నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 8 జనవరి 2025 పేజీలు 8



కనిగిరి తహసీల్దార్‌పై గ్రామ రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేస్తున్నప్పటి ఫైల్‌ఫోటో

# తప్పు చేస్తే వేటు తప్పదు

సూర్యప్రతినిధి, ఒంగోలు

- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ముక్కుసూటి పరిపాలన
- అవినీతి అధికారుల్లో వణుకు
- 4న పునుగోడు 'గ్రామ రెవెన్యూ సదస్సు'లో తహసీల్దార్‌పై ఫిర్యాదు
- లంచం డిమాండ్ చేసినట్లు నిర్ధారణ
- కనిగిరి తహసీల్దార్‌తో పాటు ఆర్ఐ, వీఆర్‌వోను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు
- మరికొంత మందిపై వేటుపడే అవకాశం
- సంచలన నిర్ణయాలతో జిల్లా కలెక్టర్‌గా అన్సారియా ప్రత్యేక మార్క్

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ముక్కుసూటి పరిపాలనతో అవినీతి అధికారుల్లో వణుకు మొదలైంది. ప్రకాశం కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనతికాలంలో తనదైన శైలితో ముందుకెళు తున్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల చేరువ చేస్తూ సుపరిపాలన అందిస్తున్నారు. అవినీతి అధికారులకు మాత్రం చుక్కలు చూపిస్తున్నారు. లంచం తీసుకున్నట్లు రుజువైతే ఒక్కక్షణం కూడా ఆలోచించకుండా సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ అధికారులకు బాధ్యతను గుర్తు చేస్తున్నారు.

### కనిగిరి తహసీల్దార్ సస్పెండ్

భూమి మ్యుటేషన్ చేయడానికి లంచం డిమాండ్ చేసిన కనిగిరి తహసీల్దార్, వి.ఆర్.ఓను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. మ్యుటేషన్ అర్జీదారుని పట్ల దురుసుగా ప్రవర్తించిన మిగతా 8లో

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

- ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగిస్తాం
- నియోజకవర్గ పునర్విభజన అనంతరం మున్సిపాలిటీ ఎన్నికలు
- నియోజకవర్గ అభివృద్ధికి ఎంపి సమన్వయంతో కేంద్ర నిధులు సేకరణ
- సోమేశ్వర ఆలయం పునర్నిర్మాణ పనులు వేగవంతం
- పట్టణ పురప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలి
- వ్యక్తిగత జీవితాల్లో తొంగి చూడటమనేది తలవొంపు
- బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి పరంగా ముందుకెళ్లడానికి ప్రభుత్వం నుంచి 37 శాఖల ప్రతిపాదనలు ఆమోదించినట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రానున్న రోజులలో బాపట్ల నియోజకవర్గాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. అంతే కాకుండా రానున్న రెండు రోజుల్లో రియల్ ఎస్టేట్‌కు సంబంధించి కొత్త పాలసీ విడుదలవుతుందని దానికి అనుగుణంగా బిల్డర్లు,



రియల్ ఎస్టేట్ వ్యాపారులు తగిన విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని బాపట్ల పట్టణ మిగతా 8లో



## మెప్మా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మెప్మా కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణ మహిళలు, డ్వాక్రా మహిళలు ఉల్లాసంగా ముగ్గుల పోటీల నందు పాల్గొన్నారు. మునిసిపల్ కమిషనర్ జి రఘునాథ రెడ్డి పరిశీలించి పోటీలలో పాల్గొన్న మహిళలను అభినందించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమం నందు మునిసిపల్ మేనేజర్ పి.లక్ష్మయ్య, మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, మెప్మా సీ.ఎం. ఎం. నర్రా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## ఐఎల్ నూతన కమిటీ ఎన్నిక



రేపల్లె, మేజర్‌న్యూస్: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లా రేపల్లె ఏరియా నూతన కమిటీ ఎకగ్రీవంగా ఎన్నికైనట్లు సీనియర్ న్యాయవాది దారం సాంబశివరావు విలేకరులకు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లా సమావేశం పట్టణంలోని తాలూకా కార్యాలయాల ప్రాంగణంలో జరి గిందన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా ఎస్డీఎం రబ్బానీ, ప్రధాన కార్యదర్శి పి. నాగాంజనేయులు, ఉపాధ్యక్షులుగా గురువిందపల్లి రామారావు, కార్యదర్శిగా మోర్ల కృష్ణారావు, సహాయ కార్యదర్శిగా కర్రా ప్రతాప్, గౌరవాధ్యక్షులుగా పి. భూషణంలతో పాటు మరో నలుగురు సభ్యులుగా ఎన్నికయ్యారు సాంబశివరావు తెలిపారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే సదస్సులు: తహసీల్దార్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రైతుల భూసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నదని తహసిల్దారు సుశీల తెలియజేశారు. పోతుమర్రు గ్రామంలో పులిచింతల పాలెం రెవిన్యూ కు సంబంధించి రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్నటువంటి భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులకు పరిష్కారం లభిస్తుందన్నారు. రెవెన్యూ సదస్సులో 197 అర్జీలు రాగా 106 అర్జీలు పరిష్కరించ బడ్డాయన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, రైతులు ఉన్నారు.

## సచివాలయ సిబ్బందితో సమావేశం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తీసుకునే అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా జాగ్రత్త వహించాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సంబంధిత అధికార సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల కేంద్రం నిజాంపట్నం లో మూడవ సచివాలయంలో మండల ప్రత్యేక అధికారి ఫిషరీస్ జెడి కృష్ణ కిషోర్ అధ్యక్షతన ఈవోపీఆర్డీఓ ఎం .రవిశంకర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుకూలంగా ప్రతి ఒక్కరూ పెన్షన్ అందించడంలో సానుకూలంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శు లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్సిడీపై యంత్ర పరికరాలు పరిశీలన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గతంలో కమ్యూనిటీ సెంటర్ గ్రూపులకు సబ్సిడీపై ఇచ్చిన యంత్రాల పరికరాల పరిశీలన నిమిత్తం ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు సందర్శించారు. గ్రూపుల ద్వారా సబ్సిడీపై పొందిన యంత్రాల ద్వారా సన్న చిన్న కారు రైతులకు ఎక్కువ సర్వీస్ చేయాలని వచ్చిన ఆదాయంతో లోను నగదును చెల్లించుకుంటూ మిగిలిన నగదును పొదుపు చేసుకోవచ్చని గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ సెంటర్ గ్రూపులకు 40 శాతం రాయితీపై యంత్ర పరికరాలు సరఫరా చేయడం జరిగిందన్నారు. 10 శాతం గ్రూపుల వారు చలించారని మిగిలిన 50 శాతం నగదు పిడిసిసి బ్యాంకు వారు పున రూపంలో మంజూరు చేశారు.



అన్నారు గ్రూపు సభ్యులు తప్పనిసరిగా బ్యాంకు వారు నిర్దేశించిన వాయిదాల ప్రకారం తప్పనిసరిగా లోను నగదును చెల్లించాలని భవిష్యత్తులో కూడా బ్యాంకు వారు మరి ఎంతో సదుపాయాలు కల్పిస్తారని రైతులకు అవగాహన కనిపించినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్ర షీప్ సొసైటీ సమావేశంలో జిల్లా చైర్మన్ తోడేటి గోపి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయవాడలోని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ప్రిన్సిపల్ సెక్రటరీ యం.యం.నాయక్ అధ్యక్షతన డైరెక్టర్ దామోదర నాయుడు, యం.డి.రజనీకుమారి పాల్గొన్న రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య రాష్ట్రస్థాయి కార్యనిర్వహక కమిటీ సమావేశంలో జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షులు తోడేటిగోపి పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లాలో గొర్రెల పెంపకందారులు అధికంగా ఉన్నట్లు ఎక్కువ శాతం మంది జీవాల పెంపకం జీవనాధారం అని ప్రకాశం జిల్లాకు రాష్ట్రసొసైటీ ద్వారా అధికంగా నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తోడేటిగోపి తెలిపారు. అనంతరం రాష్ట్ర



ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్ర ఉన్నతాధికారులు, రాష్ట్ర సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు, వివిధ జిల్లాల సొసైటీ చైర్మన్లు, అధికారులతో కలిసి జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్‌పై అవగాహన కలిగి ఉండాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అతివేగం ప్రమాదకరమని నిజాం పట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి .శ్రీమన్నారాయణ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ర్యాలీకి జండా ఊపి ప్రారంబి ,ంచారు. మండల కేంద్రంలో జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థు లతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. అతివేగంగా మోటార్ వాహనాలు నడపడం వల్ల ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటు న్నారని తెలియజేశారు. విద్యార్థులతో ర్యాలీ పంచాయతీ కార్యాలయం మీదగా తాసిల్దార్ కార్యాలయం,



బస్టాండ్ సెంటర్, పెద్ద బజారు మానవహారం ఏర్పాటుచేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు బి .ప్రసాద్ టి. రామకృష్ణ ఉమామహేష్ పాల్గొన్నారు.

# సస్యరక్షణ చర్యలతో తెగుళ్ళు నివారణ

**బత్తాయి తోటలను పరిశీలించిన డిహెచ్ఓ గోపిచంద్**

పామూరు,(పీసీపల్లి), మేజర్‌న్యూస్: ఉద్యాన శాఖ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని బత్తాయి తోటలకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా ఉద్యాన అధికారి వై.గోపీచంద్ అన్నారు. పీసీపల్లి మండలంలోని చింతకంపల్లి గ్రామంలో సాగు చేస్తున్న బత్తాయి తోటలను మంగళవారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్ పరిశీలించారు. బత్తాయి తోటలకు ఆశించే తెగుళ్ళపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిహెచ్ఓ గోపీచంద్ మాట్లాడుతూ బత్తాయి తోటలకు సూక్ష్మధాత లోపాలు వ్యాపించి ఉన్నాయనారు. నివారణకు 8 సంవత్సరాల బత్తాయి చెట్టుకు పశువుల ఎరువు 50



కేజీలు, వేప పిండి ఐదు కేజీలు, వానపాముల ఎరువు అయిదు కేజీలు చొప్పున వాడాలన్నారు. ఫార్ములా 6ను 20 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు రైతులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి కుసుమ, రైతులు పాల్గొన్నారు.

# సమాజ్ వాది పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన అఖిలేష్ యాదవ్

బాపట్ల, మేజర్‌న్యూస్: సమాజ్ వాది పార్టీ సెంట్రల్ ఆఫీస్ లక్నోలో జనవరి 6 సోమవారం ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సమాజ వాది పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ పార్టీ జాతీయ ప్రతినిధుల సమక్షంలో సమాజ్ వాది పార్టీ బాపట్ల జిల్లా క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము, బాపట్ల జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారని తెలియజేశారు బాపట్ల జిల్లా సమాజ్ వాది పార్టీ అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు. ఈ సందర్భంగా శ్రీనివా సరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సమాజ్ వాది పార్టీ బాపట్ల జిల్లా క్యాలెండర్ ను రూపొందిస్తున్న సమాజ్ వాది పార్టీకి సహకరిస్తున్న ప్రకటన దారులు సమాజ్ వాది పార్టీ నాయకులు, సానుభూతిపరులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలి



యజేశారు.బాపట్ల జిల్లా పార్టీ నాయకుల ఆహ్వానము మేరకు త్వరలో ఆంధ్రప్రదేశ్ మరి ముఖ్యంగా బాపట్ల జిల్లా పర్యటన వివరాలు తెలియజేస్తానని అఖిలేష్ యాదవ్ అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజ్ వాది పార్టీ నాయకులు వడ్లమూడి వెంకట భాస్కరరావు, గొర్ల ఏడుకొండలు, అభిమాని ఎల్లావుల సోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి అందజేత



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మండలంలోని జంపని గ్రామానికి చెందిన షేక్ జాన్ బి ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకోగా బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మూడు లక్షల 68 వేల 799 రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయని ద్వారా వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి అందుకున్న బాధితులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థిని విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిజాంపట్నం ఎస్సై కే. తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలో ఉన్న ఆక్స్ఫర్డ్ స్కూల్ని మంగళవారం సందర్శించి విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్ టీజింగ్, మత్తు పదార్థాల నిర్మూలన, మహిళలు మరియు చిన్న పిల్లల పట్ల జరుగుతున్న నేరాల గురించి మరియు బాల్యవివాహాల నిర్మూలన, హెల్మెట్ ధరించి బైక్ పై ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పంచాయితీ సిబ్బందికి సమీక్షా సమావేశం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్ అధ్యక్షతన భట్టిప్రోలు మండల పరిధి లోని అన్ని సచివాలయాలలోని సిబ్బందికి భట్టిప్రోలులోని సమావేశహాలు లో సమీక్షా సమావేశం నిర్వహించారు.పెన్షన్ల పంపిణీ ఐ వి ఆర్ ఎస్ సమాచారం,హౌస్ హెల్డ్ ట్యాగింగ్ సర్వే,మిస్సింగ్ సిటిజన్ మరియు ఎంప్లాయ్ సర్వే, పిఎసిఎస్ సర్వే,పి ఆర్ వన్,ఇతర ప్రాధాన్యత అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్,ఎంపీడీవో ఎస్.వెంకటరమణ,ఈవోపీఆర్డి టి.ఊహ రాణి, మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు,ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి కేంద్ర సహాయం పొందండి: కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్: జిల్లాలో అర్హులైన నిరుపేదలందరూ పి ఎం ఏ వై 2.0 పథకం క్రింద ఇల్లు నిర్మించుకొడానికి కేంద్ర ప్రభుత్వం రూ.2.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విజన్ బాపట్ల-2047 అమలు ప్రణాళికపై 14 శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమీక్ష నిర్వహించారు. బాపట్ల జిల్లా యు డి ఐ పరిధిలో ఉన్నందున అర్హులైన నిరుపేదలందరికీ పి ఎం ఏ వై 2.0 పథకం వర్తిస్తుందని కలెక్టర్ చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. సచివాలయాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించిందన్నారు. రూ.2.5లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. సచివాలయాలలో తమ పేర్లు నమోదు చేసుకోవా లన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ లాగిన్ లో వారి వివరాలు పంపాలన్నారు. రాష్ట్రంలో ఒక లక్ష గృహాల గృహ ప్రవేశాల కార్యక్రమం సందర్భంగా జిల్లాలో గృహాల ప్రస్తుత పరిస్థితిపై కలెక్టర్ ఆరా తీశారు. గృహాలు పూర్తికాని చోట లక్ష్యాలను పూర్తి చేసేలా మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా న్నారు. ఉద్యాన రంగం ద్వారా జిల్లాలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలో ఇసుక రీచ్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు. ఐవిఆర్ ఎస్ ద్వారా ఇసుక కొనుగోలుదారులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారన్నారు. ఇసుక టెండర్లు పొందిన వారు ఇసుకను సరైన ధరకు విక్రయిస్తున్నారా లేదా అధికారులు పర్యవేక్షించాలన్నారు. రాత్రిపూట యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుపుతున్నరని, వాటిని నియంత్రించాలని సూచించారు. అటవీ శాఖ ద్వారా 4.13 లక్షల మొక్కలను నాటించి జిల్లాను పచ్చగా తీర్చి దిద్దాలన్నారు. 200హెక్టార్లలో మామిడి తోటలను అభివృద్ధి చేయాలన్నారు. నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజిలోని నీటి నిల్వలపై ఆరా తీశారు. నీటి సరఫరా విషయమై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రబీ సీజన్లో లాభదాయ కమైన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. వెదుళ్ళపల్లిలో ఏర్పాటుచేసిన తేనె తయారీ పరిశ్రమ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

డిఆర్డిఏ, బిసి, ఎస్సీ సంక్షేమ శాఖలు, ఉద్యానవనశాఖ అధికారులు సమన్వ యంతో లంక గ్రామాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. కారం, పసుపు పొడు లు, అరటిపండు చిప్స్ మరియు కూరగాయలతో పచ్చళ్ళు తయారు చేయించి ఆ గ్రామాలలోని వారికి ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలోని అన్నా క్యాంటీన్లు సరైన సమయానికి తీయడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పారిశుద్ధ్యం సరిగా లేదని ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా వచ్చిన ఫిర్యా దులను పరిష్కరించాల న్నారు. ఆ ఫిర్యాదులపై స్పందించారా, సమస్యను పరిష్కరించారా లేదా అని రేపల్లె బాపట్ల చీరాల అద్దంకి మున్సిపల్ కమిషనర్లను నిలదీశారు.ఈ సమావేశంలో సిపిఓ అధికారి శ్రీనివాస్, 14 శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు ఆర్థిక సహాయం



తాళ్లూరు, మేజర్న్యూస్: దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, గొట్టిపాటి లక్ష్మి ఆదేశాల మేరకు తాళ్లూరు గ్రామ పంచాయతీలోని అంబేద్కర్ నగర్లో అనారోగ్యంతో బాధపడుతున్న పులుగు చిన మోషేకి 5 వేల రూపాయలు తాళ్లూరు టీడీపీ సీనియర్ నాయకులు ఇడమకంటి శ్రీనివాసరెడ్డి ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తాళ్లూరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి గొట్టిపాటి లక్ష్మి భరోసా ఇవ్వడం వారి ఔదార్యానికి నిదర్శనమని ఆయన అన్నారు.

## బిసి కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి



కనిగిరి, మేజర్న్యూస్: కార్పొరేషన్ రుణాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మండల పరిషత్ పరిపాలనాధికారి జె.ఫ్రాన్సిస్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కనిగిరి మండలానికి వెనుకబడిన తరగతుల (బీసీ)వారికి బ్యాంకింగ్ 18, నాన్ బ్యాంకింగ్ 109 మంజూరైనట్లు చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన (ఈడబ్ల్యూఎస్) వారికి బ్యాంకింగ్ 44, నాన్ బ్యాంకింగ్ 49 మందికి రుణాలు మంజూరైనట్లు పేర్కొన్నారు. రుణాలు కావాల్సిన వారు ఈనెల 8 నుండి 16వ తేదీ లోపు సచివాలయాలల్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

## పిఎఫ్ లోన్లు క్లోజర్స్ వెంటనే మంజూరు చేయాలి



ఒంగోలు, మేజర్న్యూస్: బహుజన టీచర్స్ అసోసి యేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ప్రతి జిల్లాలో జిల్లా పరిషత్ కార్యాలయంలో అపరిష్కృతంగా ఉన్నటువంటి ప్రావిడెంట్ ఫండ్ లోన్లు, క్లోజర్లు వెంటనే క్లియర్ చేసి మంజూరు చేయాలని జిల్లా డిప్యూటీ కార్య నిర్వహణ అధికారి బాలమ్మకు ప్రకాశం జిల్లా శాఖ తరఫున వినతి పత్రాన్ని అందించడం జరిగింది. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న పిఎఫ్ బకాయిలు, పిఎఫ్ ఖాతా సమస్యలు సత్వర పరిష్కారం చేయాలని కోరారు. జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కర్ర దేవ సహాయం మాట్లాడుతూ టీచర్లు తమ పియఫ్ ఖాతాలలో దాచుకున్న డబ్బును తమ అత్యవసరాలకు అనగా పిల్లలు పెళ్ళిళ్లు, గృహ నిర్మాణాలు, హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం తిరిగి తీసుకుందామని దరఖాస్తు చేసుకుని యున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పారాబత్తిన జాలరామయ్య, ప్రచార కార్యదర్శి పల్లె కృష్ణమూర్తి, చెక్క కోటేశ్వరరావు, నన్నుసాని భాస్కర్ పాల్గొన్నారు.

## ఎస్టీ కుటుంబాలకు మౌలిక వసతులు కల్పించాలి

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండలంలోని కె.అగ్రహారం గ్రామం ఎస్టీకాలనీలో నివాసముంటున్న 30యానాది కుటుంబాలకు ఎటువంటి మౌళికవసతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అధికారులు వెంటనే అన్నివసతులు కల్పించి ఎస్టీకుటుంబాల సమస్యలు పరిష్కరిం చాలని సిపిఐ మండల కార్యదర్శి యస్కె వై.పెదమస్తాన్ డిమాండ్ చేశారు. మంగళవారం కె.అగ్రహారం గ్రామంలోని ఎస్టీ కుటుంబాలు నివాసముంటున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు తమకు ఆధార్ రేషన్ కార్డులు లేవని కనీస మౌళిక వసతులు తాగునీరు, వీధిదీపాలు,రహదారి లేక తీవ్రఇబ్బందులు పడుతున్నామని అదేవిధంగా ప్రభుత్వ గృహనిర్మాణ పథకానికి దరఖాస్తుకు ఆధార్, రేషన్ కార్డులు సక్రమంగా లేవని రాత్రివేళ చీకటిలో భయంగా గడుపుతున్నట్లు వెంటనే ప్రభుత్వ పెద్దలు, అధికారుల దృష్టికి తమసమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం కె.అగ్రహారం ఎస్టీ కుటుంబాలకు వసతులు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని పెదమస్తాన్ డిమాండ్ చేశారు.



## గెలాక్సీ క్లబ్ సమావేశంలో వృద్ధాశ్రమానికి ఆర్థిక సహాయం

చీమకుర్తి, మేజరన్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి గెలాక్సీ కార్యవర్గ సమావేశం గెలాక్సీ క్లబ్ అధ్యక్షులైన కొండవీటి ఏడుకొండలు ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ డిస్ట్రిక్ట్ పూర్వ గవర్నర్ పి.విజయకుమార్రెడ్డి మాట్లా డుతూ క్లబ్ సమావేశాలని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. అలాగే మహిళల జీవనోపాధికి ఉపకరించే ప్రాయోజిత కార్యక్రమాల్ని నిర్వహించాలని అన్నారు. లయన్స్ డిస్ట్రిక్ట్ సెకండ్ వైస్ గవర్నర్ ఆర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్లబ్ ద్వారా పర్మినెంట్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి మార్జిన్ మనీ సమకూర్చినట్లైతే ఇంటర్నేషనల్ నుండి ప్రాజెక్టులు మంజూరు అయ్యేందుకు సహకరిస్తారని తెలిపారు. అనంతరం షేక్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో చీమకుర్తిలో నిర్మిస్తున్న వృద్ధాశ్రమానికి గెలాక్సీ క్లబ్ అధ్యక్షుడు కొండవీటి ఏడుకొండలు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అతిథుల చేతుల మీదుగా అందజేశారు. గెలాక్సీ క్లబ్ సభ్యులు ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ వి విజయకుమార్ 5000 రూపాయలు వృద్ధాశ్రమానికి అందజేశారు. డిస్ట్రిక్ అడ్వైజర్ లయన్ చలువాది బదరీ నారాయణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ చలువాది రమేష్, డిస్ట్రిక్ లియో చైర్మన్, నూనె అనుదీపు గెలాక్సీ క్లబ్ కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు, ట్రెజరర్ ఆలపాటి నరసింహారావు, ఫాస్ట్ ప్రెసిడెంట్ ముత్యాల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ లక్ష్మీనరసయ్య సంస్మరణలో ప్రభుత్వ న్యాయవాది ధర్నాశి

కొనకనమిట్ల, మేజర్ న్యూస్: కొనకనమిట్లకు చెందిన మాజీ ఎంపీటీసీ, సిపిఐ నాయకులు పిల్లి లక్ష్మీనరసయ్య సంస్మరణ కార్యక్రమం మంగళ వారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ న్యాయవాది ధర్నాశి రామారావు , వామపక్షాల నాయకులు కే వీరారెడ్డి, జివి రామారావు, ఎం రమేష్, పి.బాల నర్సయ్య, దళిత మహాసభ నాయకులు ధర్నా సి పెద్దన్న, పందిటి ఏసేబు, ఎద్దు నగేష్, టెంట్ హౌస్ రాము, దర్జీల సంఘం సంఘం మాజీ అధ్యక్షులు పి చిన్న, బీఎస్పీ వినుకొండ నియోజక వర్గ ఇంచార్జ్ మిరియాల కొండయ్య పలువు నాయకులు పాల్గొన్నారు

## ఎన్ఎపి పంప్ హౌస్ను పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ, జెడ్పి సీఈవో



పొదిలి, మేజర్న్యూస్ :జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా ఆదేశాల మేరకు స్థానిక ఎనఎపి పంప్ హౌస్ ను సోమవారం ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ డి ఉమా శంకర్ రావు, జెడ్పి సీఈఓ లు పరిశీలించారు. పంప్ హౌస్ ద్వారా నీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు ఉన్నాయి, రిపేర్లు ఏమైనా ఉన్నాయా అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దర్శి నుండి నీరు తక్కువగా విడుదలవుతుండడంతో పట్టణంలో సక్రమంగా నీటి సరఫరా చేయలేకపోతున్నామని పట్టణ అధ్యక్షులు ముల్లా కుద్దూస్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ, జెడ్పి సీఈవో ల దృష్టికి తీసుకువెళ్లారు.కార్యక్రమంలో ఆర్డీపీఎస్ డీఈ లక్ష్మణ్ నాయక్ ,ఎంపీడీవో శోభన్ బాబు, ఏఈ నారాయణ స్వామి, ముల్లా ఖయ్యూం, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



ఒంగోలు, మేజర్న్యూస్: స్థానిక డిఆర్ఎం హైస్కూలు నందు పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పదో తరగతి సుమారు 115 మంది విద్యార్థులకు అందజేయడం జరిగింది. లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సభ్యులు సిహెచ్ సుబ్బారావు, పూర్వ విద్యార్థి ఈపూరు శివప్రసాదులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు మాస్టారు విద్యార్థిని విద్యా ర్థులకు పుస్తకాల పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, మాధవి, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినెలా విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రతినెల తప్పనిసరిగా పరిశీలించి విద్యార్థులకు వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. వెల్ఫేర్ హాస్టల్స్ రెసిడెన్షియల్ స్కూలు తప్పనిసరిగా ప్రతి మెడికల్ ఆఫీసర్ ప్రతినెల విజిట్ చేయాలని అలాగే ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రతి రెండు రోజులకు ఒకసారి హాస్టలను విజిట్ చేయాలని అదేవిధంగా హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా మున్సిపాలిటీ వాళ్ళు చూసుకోవాలని,104 వాహన వెళ్ళినప్పుడు తమ పరిధిలో ఉన్న హాస్టల్ తప్పనిసరిగా చూడాలని హాస్టల్ విద్యార్థిని విద్యార్థుల కు అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలన్నారు, మహిళా పోలీసులను హాస్టల్స్ ను పర్యవేక్షించవలసినదిగా ఆదేశించారు తదనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్స్ విజయమ్మ అన్ని రకాల ప్రోగ్రాములు మీద రివ్యూ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా హెచ్ఎం పివీ కేసుల మీద ప్రజలకు అవగాహన కల్పించాలని చిన్న పిల్లలు వృద్దులు పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్కరు కోవిడ్ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ సమావేశం కు జిల్లాలోని వైద్యాధికారులు ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: సమస్యలు ఎదురైతే సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలి తప్ప దాడులు చేసుకోవడం సరైన విధానం కాదని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ అన్నారు తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడులు చేయడం సరైన విధానం కాదని ఈ దాడులను తాము ఖండిస్తున్నామని అన్నారు. బిజెపి నాయకులు రమేష్ బిదూరి కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై చేసిన వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ నేతలు వివరణ తీసుకోవాలి అవసరమైతే మాటలు వెనక్కు తీసుకోవాలని కోరాలే తప్ప కార్యాలయాలపై దాడులు చేయడం కరెక్ట్ కాదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇలాంటి విధానాలకు స్వస్తి చెప్పాలని అన్నారు. ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# నిరుపేద దివ్యాంగులకు లెట్స్ హెల్ప్ సంస్థ చేయూత



చీరాల, మేజర్‌న్యూస్: లెట్స్ హెల్ప్ ఆర్గనైజేషన్ చీరాల ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ రామిశెట్టి దిలీప్ కుమార్ అనూష దంపతుల సహకారంతో చీరాలకు చెందిన నిరుపేద దివ్యంగులకు ట్రై సైకిళ్ళు అందజేశారు. వైకుంఠపురానికి చెందిన ధనలక్ష్మి, తోటవారిపాలెం భావనారుషిపేటకు చెందిన సాయి అనే దివ్యాంగులు వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సంస్థ ప్రతినిధి కనపర్తి కిరణ్ చేతుల మీదగా సైకిలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 5ఏళ్లగా చీరాలలో పేద, దివ్యాంగ ప్రజలకు సంస్థ తరుపున సేవా కార్యక్రమాలు జరుపున్నామ్మన్నారు. నిరుపేద కుటుంబాలకు చేయూత అందించేందుకు సంస్థ నెలకొల్పబడిందన్నారు. ఇప్పటివరకు 40 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశామన్నారు. భవిష్యత్‌లో కుడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డేవిడ్, దయాకర్, రాజేష్, సాంబయ్య,ప్రకాష్, సుభాని, మధు తదితరులు పాల్గొన్నారు.

# కృతికశుక్ల చేతులమీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎయిటెడ్ జూనియర్ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు గారపాటి పుష్పరాజు, జనరల్ సెక్రెటరీ చావా రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృత్తిక శుక్లను మర్యాద పూర్వకంగా కలిసి ముందుగా కమిషనర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ఆమె చేతుల మీదుగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎయిడెడ్ జూనియర్ కళాశాల రాష్ట్ర అధ్యక్షుడు గారపాటి పుష్పరాజు ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అందిస్తున్న విధముగా ఎయిటెడ్ జూనియర్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర స్టూడెంట్ కిట్లను అందజేసి మధ్యాహ్నం భోజన పథకాన్ని కూడా అమలు చేయాలని వారు కోరారు. దీనిపై స్పందించిన ఇంటర్ బోర్డు కమిషనర్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల రాష్ట్ర అధ్యక్షుడు గారపాటి పుష్పరాజు, జనరల్ సెక్రెటరీ చావా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి



కురిచేడు, మేజర్‌న్యూస్: పక్కా గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేయాలి అని మంగళవారం కురిచేడు మండలంకు వచ్చిన గృహ నిర్మాణ శాఖ హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.శ్రీనివాస ప్రసాద్ అన్నారు. ఈయన కురిచేడు మండల లబ్ధిదారుల గృహాలను పరిశీలించుటకై మండలంలోని పడమర గంగవరం పొట్లపాడు గ్రామపంచాయతీలో పర్యటించారు. లబ్ధిదారుల గృహ నిర్మాణాలు వివిధ దశలో ఉన్న ఇండ్లను పరిశీలించారు. అనంతరం గృహ నిర్మాణ మండల అధికారులు సకాలంలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తున్నారా లేదా అని లబ్ధిదారులను, మండల హౌసింగ్ అధికారులు ప్రశ్నించడం జరిగింది. లబ్ధిదారులు కూడా తొందరగా పక్కా గృహాలను పూర్తి చేయవలసిందిగా వారికి తెలియజేయడం జరిగినది. పెండింగ్ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వీరి వెంట హౌసింగ్ డిఇ డి.నిరీక్షణ రావు, మండల ఇన్చార్జి బి.మనోహర్ బాబు, వర్క్ ఇన్స్పెక్టర్ మరియ దాసులు పాల్గొనడం జరిగినది.

# క్రీడా నైపుణ్యంతో ప్రతిభ చాటాలి




దర్శి, మేజర్‌న్యూస్: క్రీడలతో క్రీడాకారులు నైపుణ్యం ప్రదర్శించి తమ ప్రతిభ చాటుకోవాలని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కోరారు. దర్శి పట్టణం అద్దంకి రోడ్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సంక్రాంతి - సంబరాలులలో బాగంగా ఏర్పాటుచేసిన గొట్టిపాటి - నారపుశెట్టి మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ముఖ్య అతిధులుగా పాల్గొని తెలుగుదేశం పార్టీ యువనాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్ ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ రూ.1,15,116లు, రెండవ బహుమతి నారపుశెట్టి పిచ్చయ్య రూ.65వేలు, మూడవ బహుమతి దారం సుబ్బారావు 45వేలు, నాలుగవ బహుమతి మార్తుల యలమందా రెడ్డి 25వేలు స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లలిత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువత క్రీడా నైపుణ్యం ఇలాంటి సందర్భంలో బయటకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత ఐటీ శాఖ మాత్యులు లోకేష్ బాబు సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కోసం కృషి అభినందనీయం అన్నారు. క్రీడాభివృద్ధికి కూడా మన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. దర్శి పట్టణంలో మినీ స్టేడియం పూర్తి చేసేందుకు కృషి జరుగుతున్నట్లు డాక్టర్ లలిత్ సాగర్ వివరించారు. సంక్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు, యువతకు గ్రామాలలో క్రికెట్, కబడ్డీ వంటి పోటీలు నిర్వహించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే నారపుశెట్టి



పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎస్ఐ మురళీ, మాజీ సొసైటీ అధ్యక్షులు కలవకొలను చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ స్టిఫెన్, ప్రకాశం జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి క్రికెట్ క్రీడాకారులు, అశేష ప్రజానీకం, నియోజకవర్గం లోని వివిద హెూదాల్లో ఉన్న నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు అభిమానులు పాల్గొన్నారు.

# ఉద్యాన పథకాలను రైతులు ఉపయోగించుకోవాలి



పామూరు, మేజర్‌న్యూస్: ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులుకు ప్రకాశం జిల్లా ఉద్యాన శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలను రైతులు వినియోగించుకోవాలని ప్రకాశం జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై.గోపీచంద్ అన్నారు. పట్టణంలోని రైతు భరోసా కేంద్రంలో మంగళవారం నేటి దినపత్రిక సూర్యతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై.గోపీచంద్ మాట్లాడుతూ ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు పంటల కోతల అనంతరం గ్రేడింగ్, ప్యాకేజ్, నిలువ మొదలగు మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక నాణ్యత కలిగి పంటలు అధిక ధరలకు అమ్ముకునే విధంగా సమీకృత పథకం ఎం(ఎంఐడిహెచ్) ద్వారా పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్మెంట్ (పిహెచ్ఎం) విభాగంలో లబ్ధిదారులకు సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజ్,కోల్డ్ రూములు తదితర పథకాలు అమలులో ఉన్నాయన్నారు. ప్రకాశం జిల్లాలో 20 కోట్లతో ఉద్యాన పంటలు అమలు జరుగుతున్నాయన్నారు. ఉద్యానవన పంటలకు మోతాదుకు మించి మందులను పిచ్చికారీ చేయరాదన్నారు. ఉద్యాన పంటలకు సూక్ష్మ దాతు లోపాలు ఉన్నాయని నివారణకు ఫార్ములా 4, 6 పిచికారి చేయాలన్నారు. మిరపలో తామర పురుగులు, రసం పీల్చే పురుగులు ఉన్నాయని సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యాన శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని అధిక దిగుబడులు సాధించాలన్నారు.

# టీడీపీ కూటమి ప్రభుత్వంలో రైతు సంక్షేమం: చెరుకుపల్లె




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి భూసమస్యల పరిష్కారం లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తెలుగు యువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో ఉప్పలపాడులో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు సంభందించి భూసమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి మాట్లాడుతూ తహశీల్దార్ మాట్లాడుతూ రైతులకు ప్రజలకు సంభందించి భూసమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం మీభూమి మీహక్కుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా రైతులు తమ సమస్యలకు సంభందించి సరైన పత్రాలు అందజేయాలని సక్రమంగా ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.అనంతరం మండలంలోని ముండ్లపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులు తమ సమస్యలకు సంభందించి 29 ఫిర్యాదులు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాధరెడ్డి, మండల సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి, మండల టిడిపి యువనేత చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు బొర్రాజు శ్రీనివాసులు(లాయర్), ఇండ్ల లక్ష్మణ్, ఐ.శ్రీనివాసులు, జి.కోటిరెడ్డి, దేవాదాయ సిబ్బంది డోలా శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# దద్దాలను కలిసిన మితికెల గురవయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని భైరవకోన ఆవరణలో జరిగిన వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాలనారాయణ కుమారుడు జ్ఞాన్ కృతిక్ యాదవ్ జన్మదిన వేడుకల్లో మండలంలోని డిజిపేట పంచాయతీకి చెందిన వైయస్ఆర్ టియుసి జిల్లాఅధ్యక్షుడు మితికెల గురవయ్య పాల్గొని చిరంజీవి జ్ఞాన్ కృతిక్ యాదవ్‌ను ఆశీర్వదించి దద్దాల నారాయణ, మంజుభార్గవి దంపతులను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దద్దాల నారాయణ, మంజుభార్గవి దంపతులను కలిసిన వారిలో మితికెల గురవయ్య, బి.వెంకటయ్య, మేకల బాలు, పులిమి ఆదినారాయణ, అద్దంకి రమణయ్య, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు సదస్సుల ద్వారా సత్వర పరిష్కారం: ఎమ్మెల్యే



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: రెవెన్యూ గ్రామ సదస్సు ద్వారా భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం తహ సిల్దార్ ఆవుల సురేష్ అధ్యక్షతన జరిగిన నాగంపల్లి గ్రామ రెవిన్యూ సదస్సు లో పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ భూ కబ్జాదారుల పాపం పండే రోజు వచ్చిందని, గత వైకాపా ప్రభుత్వంలో భూ(భక్షన) రక్షణ చట్టమంటూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేసి భూ వ్యవస్థను, రెవిన్యూను శాఖను కొత్త చట్టాలు తీసుకొచ్చి అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు. వాటిని చక్కదిద్దేందుకు అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూసేందుకు కూటమి ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను అన్నిచోట్ల 30 రోజులు పాటు నిర్వహించేందుకు ఆలోచన చేయడం జరిగిందన్నారు.గతంలో వైకాపా ప్రభుత్వంపై ఎవరైనా మాట్లాడితే కేసులు పెట్టడం భూములు స్వాధీనం చేసుకోవడం రికార్డులు మార్చడం వన్‌బీలు మార్చేయడం జరిగిందని, దీంతో ఎంతోమంది బాధితులు ఇబ్బంది పడ్డారన్నారు. అసైన్డ్ భూములు, భూ కబ్జాలకు పాల్పడిన వారందరికీ ఖబడ్దార్ ఇక నుంచి అసలైన లబ్ధిదారులకు అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం శ్రద్ధ చూపుతుందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ముందే చెప్పాం దాని ప్రకారం ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూస్తామని అన్నారు. ఇకనుంచి కబ్జాదారులకు బ్యాండ్ బాజా తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ మనస్సాక్షి కనిపిస్తే ఆక్రమణ భూములను ప్రభుత్వానికి అప్పగిస్తే కొంతైనా శిక్ష నుంచి ఉపశమనం కలిగించే అవకాశం ఉందని అటుగా ఆలోచన చేయాలని లేని పక్షంలో తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం హాస్యాస్పదమన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ మహాదేవరెడ్డి, వీఆర్వో సుబ్బారెడ్డి, మండల సర్వేయర్ రాజశేఖర్, టిడిపి మండల కన్వీనర్ మోర బోయిన బాబురావు, మాజీ మండల కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేస్వరరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు జవ్వాజి భాషాపతి నాయుడు, కుందూరు కాశిరెడ్డి, భీమాంజనేయరెడ్డి, ఇంజివుర్తిపాడు సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి,పలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వెంకట్రావు కుటుంబానికి చేయూత

### మృతుని కుటుంబానికి రూ.5 లక్షల పరిహార చెక్కును అందజేసిన మంత్రి డాక్టర్ స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన ఇట్టా వెంకట్రావు కుటుంబానికి మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మంగళవారం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో రూ.5 లక్షల పరిహారం అందజేశారు. కొండపి నియోజకవర్గం చిర్రికూరపాడుకు చెందిన ఇట్టా వెంకట్రావు గతేడాది అక్టోబర్ 1 న విద్యుత్ షాక్‌కి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి డోలా బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం స్పందించి రూ 5 లక్షల పరిహారం మంజూరు జేసింది. ఈ చెక్కును నేడు మంత్రి డోలా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు గొట్టిపాటి, డోలాకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా 'సూర్య' దినపత్రిక



### ఎంపిడిఓ కార్యాలయంలో 'సూర్య' క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంపీపీ యద్దనపూడి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నేటిదినపత్రిక 'సూర్య' వార్తలు ప్రచురించడం హర్షనీయమని, 'సూర్య' దిన పత్రిక మరింతగా అభివృద్ధి చెందాలని చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నేటి దినపత్రిక "సూర్య" 2025 నూతన క్యాలెండర్ ను చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, ఎంపీడీవో కే రాఘవేంద్ర, మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసి,నేటి సమాజంలో మార్పు కోసం నిత్యం కృషి చేస్తున్న "సూర్య" దినపత్రికగా సమాజంలో మంచి గుర్తింపు పొందిందని అన్నారు. ఎంపీడీవో కే.రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాల సమాచారాన్ని ప్రజ లకు చేరవేయటంలో పత్రికలు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రభుత్వానికి అధికారులకు ప్రజలకు వారిదిగా ఉంటూ 'సూర్య' దినపత్రిక మంచి వార్తలను ప్రచురిస్తోందని కొనియాడారు. మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకొని రావడానికి "సూర్య" ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రజల గొంతుకుగా దినదినాభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరింత సూర్య దినపత్రిక అభివృద్ధి చెందాలని కోరారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, ఎంపీడీవో కే రాఘవేంద్ర, మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు ఉపాధి హామీ పథకం ఏపీవో ఎం.రాఘవ, మండల పరిషత్ ఉద్యోగి జె. పి (జయప్రకాష్), రిజిస్ట్రార్ ఆఫీస్ ప్రతినిది బొడ్డు రామారావు, పంచాయిత కార్యదర్శి భాషా, పుట్టా సుబ్బారావు పాల్గొన్నారు.

## బీచ్ హ్యాండ్‌బాల్‌లో ప్రతిభ కనబరచిన టిఆర్ఆర్ విద్యార్థులు



కందుకూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రహ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం పుడిమాక బీచ్ లో ఈనెల 4,5 తేదిలలో జరిగిన స్టేట్ లెవెల్ పురుషుల బీచ్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్‌లో టీ.ఆర్. ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం బిఏ విద్యార్థి, జె.నాగబాబు, ప్రకాశం జిల్లా తరపున పాల్గొని, తృతీయ స్థానం సాధించారు. ఈసందర్భంగా కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఏడుకొండలు నరేంద్ర, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ రాజగోపాల్ బాబు విద్యార్దులను అభినందనలు తెలుపుతూ భవిష్యత్‌లో రాష్ట్ర, జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని ఆశీస్సులు తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరక్టర్ కరుణకుమార్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## పకడ్బందీగా కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

### పర్యవేక్షించిన ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీస్ కానిస్టేబుల్ రిక్రూ ట్మెంట్ ప్రక్రియలో భాగంగా పురుష అభ్యర్థులు 267 మంది అభ్యర్థులు దేహ దారుఢ్య పరీక్షల్లో అర్హత సాధించారని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలియ జేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్‌బోర్డు పోలీసు కానిస్టేబుల్ నియామక పక్రియలో భాగంగా జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన పురుష అభ్యర్థులకు పి.ఎం.టి, పి.ఈ.టి పరీక్షలు మంగళవారం జిల్లా పోలీసు మైదానంలో దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహణ క్రమంలో అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలన, బయోమెట్రిక్, ఎత్తు, ఛాతీ కొలత వంటి ఫిజికల్ మెజర్‌మెంట్‌లు



చేయబడతాయని, దేహదారుడ్య పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ వంటి అంశాలను ఎస్పీ పర్యవేక్షణలో నిర్వహించారు. మంగళవారం 361 మంది అభ్యర్దులు దేహ దారుఢ్య పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 267 మంది అభ్యర్థులు క్వాలిఫైడ్ అయ్యారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా తమ ఆరోగ్య పరిస్థికి అనుగుణంగా పరీక్షలలో పాల్గొనవల్సిందిగా తెలిపారు. ఈ ఈవెంట్స్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, ఎస్బి డిఎస్పీ సురేష్ బాబు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, పిటిసి డిఎస్పీ మాధవ రెడ్డి, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ ఏవో రామ్మోహన్ రావు, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, డీటీసీ సిఐ ఎస్‌కె షమీముల్లా, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి,షైక్ ఖాసీం, ఎస్సైలు, డీపీఓ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శీఘ్ర దర్శనం టోకెన్లతో సులభంగా శ్రీగిరి శ్రీవారి దర్శనం



### ముక్కోటికి శ్రీగిరిలో విస్తృత ఏర్పాట్లు

### శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి వెల్లడి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈ నెల 10వ తేదీ శుక్రవారం ముక్కోటి పర్వదినం నాడు భక్తులు త్వరిత గతిన తమ కుటుంబ సభ్యులతో శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వీలుగా గంటకు వంద శీఘ్ర దర్శనం టోకెన్లను జారీ చేయనున్నట్లు కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామ కృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మి కుమారి వెల్లడించారు. మంగళవారం శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. బుధవారం నుండి శీఘ్ర దర్శనం టోకెన్ల జారీని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. శీఘ్ర దర్శనం టోకెన్లు కావలసిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలని తమ ఆధార్ కార్డును వెంట తీసుకురావాలని ఒక ఆధార్ కార్డు పై సంబంధిత కుటుంబ సభ్యులందరినీ వారు కోరుకున్న సమయంలో శీఘ్ర దర్శనానికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముక్కోటి పర్వదినం నాడు భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడంతోపాటు భక్తులకు శ్రీవారి దర్శనం శీఘ్ర గతిన జరిగేలా శీఘ్ర దర్శనం టోకెన్లు జారీ పద్ధతి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## ప్రకాశం జిల్లా వాసి సల్మాన్‌కు డాక్టరేట్



ఒంగోలు, మేజర్‌న్యూస్: నాగులుప్పలపాడు మండలంలోని బి.నిడమానూరు గ్రామానికి చెందిన షేక్‌సల్మాన్ అష్రఫ్ చెన్నైలోని ప్రతిష్టాత్మక రాజీవ్ గాంధీ నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ యూత్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీలో సోమవారం పిహెచ్‌డి పూర్తిచేశారు. డిపార్ట్ మెంట్ అఫ్ సోషల్ ఇంజనీరింగ్‌లో ప్రొఫెసర్ డా. షర్మిష్ఠా భట్టాచార్జీ ఆధ్వర్యంలో 'సోషల్ ఇంక్యూబేషన్' అనే అంశంపై పరిశోధన చేసి నందుకు 'డాక్టరేట్' ప్రదానం చేసారు. ఈపి హెచ్‌డి ప్రయాణంలో ప్రతిష్టాత్మక యూనివర్సిటీల నుండి మూడు బెస్ట్ రీసెర్చ్ పేపర్ అవార్డ్స్ అందుకున్నారు. అలాగే, అదే ఇన్స్టిట్యూట్‌లో 2015 -17లో సోషల్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కోర్స్‌లో మాస్టర్స్ పూర్తిచేసి గోల్డ్ మెడల్ అందుకున్నారు. అడాక్టరేట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్ షేక్ సల్మాన్ అష్రఫ్ పరిశోధనా కృషిని అభినందించారు.

## వరిలో తెగులు నివారణ చర్యలపై అవగాహన




బల్లికురవ, మేజర్‌న్యూస్: వరిలో ఉల్లికోడు, అగ్గితెగులు, మానుకాయ తెగులు నివారణ చర్యలు గురించి మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కెవి శ్రీనివాస రావు వివరించారు. మంగళవారం కొప్పెరపాడు, యస్.ఎల్ గుడిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులతో కలిసి వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రబీలో సాగు చేసిన పంటలన్నింటికి పంట నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి కుమారి తెలిపారు. అలాగే భూసార పరీక్షల గురించి అవగాహన పెంచుకొని, వాటి పరీక్షా ఫలితాల ఆధారంగా సేంద్రియ రసానిక ఎరువుల నిష్పత్తిని పాటిస్తూ, సూక్ష్మ పోషక లోపాలను సరిచేసుకుంటే మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిఎలు పవన్ సాయి, రమణయ్య పాల్గొన్నారు.

## కిశోరి వికాసంపై శిక్షణ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు సిడిపిఓ టి.అరుణ అధ్యక్షతన కిశోరి వికాసం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ కిశోరి బాలికలకు ఆత్మ రక్షణ వ్యక్తి రుతుస్రవ పరిశుభ్రత గురించి వివరించారు. చాకిచర్ల వైద్యాధికారిణి డాక్టర్ సింధు మాట్లాడుతూ కిశోరి బాలికలకు సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం గురించి తెలిపారు. విద్యాశాఖాధికారి పి.వి.రమణయ్య మాట్లాడుతూ బాలికలకు నాణ్య మైన విద్య,మానవ అక్రమ రవాణా గురించి చెప్పారు. ఓఎస్ సికేస్ వర్కర్ ఫోక్సో యాక్ట్ జె.సాధన మాట్లాడుతూ బాల్య వివాహాల చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. జూనియర్ కళాశాల లెక్చరర్ సుభాషిని మాట్లాడుతూ నైపుణ్యం, ఉపాధిలింగ వివక్షత గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజ ర్లు,మండల మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఒన్ స్టాప్ సఖి సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## 108 కుండ జలముతో జలాభిషేకం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్ర గుంట హైవే సమీపంలో ఉన్న సి.ప్రసన్న కాలభైరవ దేవస్థానం ఆలయంలో మంగళవారం 108 కుండలతో హిమాల యాల నుండి స్వామీజీ జలము తీసుకోవచ్చారని ఆ జలముతో జలాభిషేకంతోపాటు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించినట్టు అర్చకులు పేర్కొన్నారు. పూజలు అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కూడా చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు.

## పంటలు పరిశీలన




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి, గంటవనిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన మిరప, మొక్క జొన్న, బత్తాయి, మినుము పంటలను సందర్శించి, రైతులకు ఎన్.పి.ఎస్ఎస్ యాప్ గురించి అవగాహనా కల్పించడం జరిగింది. ఈ పంట నమోదు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ. చైతన్య కుమార్, పీహెచ్‌వి సంధ్య బాయి, టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# కుర్చీలో కూర్చుంటేనే ఉద్యోగం కాదు



పామూరు, మేజర్‌న్యూస్: ప్రజలకు చేరువయ్యేలా అధికారులు కృషి చేయాలని కుర్చీలకు పరిమితం అయితే కుదరదని కుర్చీలో కూర్చుంటేనే ఉద్యోగం కాదని పాలనపై దృష్టి సారించాలని డిఎల్పిఓ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. కాలేజీ స్టూడెంట్ లాగా బ్యాగులు తగిలించుకొని ఉద్యోగులు వస్తున్నారని ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగి లాగా ఉండాలన్నారు. ప్రతి అధికారి స్థానికంగా ఉండాలన్నారు. పింఛన్లను ఇంటింటికి తిరిగి అందించాలన్నారు. 90 రోజుల్లో బయట ఉంటే పింఛన్ తీసుకోవచ్చని సంవత్సరం ఉంటే పింఛన్ రద్దవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.వి.రమణారావు, ఎంపీడీవో సురేష్, ఇఓపిఆర్ డి.శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీలు, ఈబీసీలు దరఖాస్తులు చేసుకోండి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దదోర్నాలలో 2024-25 సంవత్సరానికి సంబంధించిన బీసీ కార్పొరేషన్ ఇచ్చే సబ్సిడీ రుణాల కోసం బీసీలు, ఈబీసీలు ఈనెల 8వ తేదీ నుంచే దరఖాస్తులు చేసుకోవాలని దోర్నాల యంపిడిఓ ఎం.నాసర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మొత్తం 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 8వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సచివాలయాల్లో ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గొర్రెల పెంపకం, మినీ డెయిరీ, మోడ్రన్ పవర్ లాండ్రీ, ఆటో, టాటా ఏస్, వెదురు బుట్టల తయారీ, సెల్ ఫోన్ రిపేర్ వంటి 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. దోర్నాల మండలానికి బీసీలకు 23 యూనిట్లు, ఈబీసీలకు 11 యూనిట్లు మంజూరయ్యాయని, వాటి వివరాలు సచివాలయాల నందు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండలం లోని బీసీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మినుము రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె తదితర గ్రామాల్లో మినుము పంట వేసిన రైతులు ఇటీవల కురిసిన వర్షాలకు పంట దెబ్బతిన్నట్లు ప్రభుత్వం మినుము పంటకు నష్టపరిహారం అందజేసి రైతులకు చేయూతనివ్వాలని పెదగోగులపల్లె గ్రామానికి చెందిన పలువురు రైతులు వ్యవసాయ అధికారులను కోరారు. మంగళవారం పెదగోగులపల్లె గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్‌కు దెబ్బతిన్న మినుము పంటను చూపించి ప్రభుత్వానికి నివేదించి నష్టపరిహారం వచ్చేలా చూడాలని అన్నారు. అనంతరం వ్యవసాయ సిబ్బంది వరి,కంది ఇతర పంటలను పరిశీలించి పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమైన ఏవో రైతులు వేసిన పంటలకు ఈపంట నమోదు తప్పనిసరి అని అదేవిధంగా దెబ్బతిన్న మినుము పంట గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, యంపిఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# భైరవకోనలో దద్దాల జ్ఞాన్‌కృతిక్ జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కుమారుడు చిరంజీవి దద్దాల జ్ఞాన్ కృతిక్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ, మంజుభార్గవి దంపతులు, కుటుంబ సభ్యులు దద్దాల జ్ఞాన్ కృతిక్ యాదవ్ భైరవకోన త్రిముఖ దుర్గ భర్గలేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వర స్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని పంచా మృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్ర సాదాలు స్వీకరించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. నియో జకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకు లు, వైసీపీ అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి చిరం జీవి జ్ఞాన్ కృతిక్ యాదవ్‌ను ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్ ఆర్ టియుసి అధ్యక్షుడు మితికేల గురవయ్య, బి.వెంకట య్య, మేకల బాలు, షేక్ బుజ్జి, యం.మొరార్జీ, గోను చంద్రశేఖ రరెడ్డి, ఇర్ల వీరాంజనేయులు, పలువురు వైసిపి ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్ సాలమ్మకు శుభాకాంక్షలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా పెద్ద దోర్నాల తాసిల్దార్ కిన్నెర శాంతి డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మను తెలుగుదేశం మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దోడు, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, శివారెడ్డి, కటికల దానం, పిచ్చిరాజు, గోన గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మినుము పంటలో కలుపు సమస్య



నగరం, మేజర్‌న్యూస్ : తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి, నికరాదాయం దిశగా రైతులను ప్రోత్సహిస్తూ, రబీ సీజన్‌లో అపరాల సాగులో భాగంగా మినుము పంటలో కలుపు సమస్య ఉండే అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని బెల్లంవారిపాలెం, బోరమాదిగపల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రమేష్‌బాబు మాట్లాడుతూ మినుము పంట వేసిన 20-25 రోజుల్లో ఊద, గరిక, చిప్పెరగడ్డి జాతి మొక్కలు నిర్మూలనకుఫైనాక్సా ప్రాప్ ఇథైల్ ద్రావకం 250 ఎంఎల్ ఎకరాకు లేదా క్విజ్‌లోపాస్ ఇథైల్ 5% ద్రావకాన్ని 400 ఎంఎల్ వంతున పిచికారి చేసి నివారించుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయాధికారులు పొలాలను సందర్శించి రైతులకు పంటల సాగు, పథకాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎఇఓ కె. నాగశ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకుడు ఎం. లీలావరప్రసాద్, వివిహెచ్ పి. శివకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ధనుర్మాస వైకుంఠ ఏకాదశి వైశిష్య వైభోగములు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:భట్టిప్రోలు మండలం వేమవరం గ్రామం లో కొలువై ఉన్న శ్రీ రుక్మాబాయి సహిత పాండురంగ స్వామి వారి దేవాలయం నందున శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయం గం.5.30 లకు వైకుంఠ ద్వార దర్శనం నిర్వహించబడుతుందని ఆలయ ధర్మ కర్తల మండలి తెలిపారు.ఉదయం 9 గంటలకు మూల విరాట్ తేజో స్వరూప ములకు విశేష పంచామృత అభిషేకము భగవానుని అనుగ్రహముతో అర్చకులు ధారా నారాయణ మూర్తి ఆధ్వర్యములో నిర్వహించబడు చున్నవని,కావున భగవత్ భక్తులు విచ్చేసి దేవేరుల కృపకు పాత్రులుకాగలరని వారు కోరారు.

## కేతగుడిపి, బుడ్డపల్లిలో 'పొలం పిలుస్తుంది'




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కేతగుడిపి, బుడ్డపల్లి గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏవో టి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఏఓ మాట్లాడుతూ ఫసల బీమా చేయించుకున్న రైతులందరూ ఈ- పంట విధిగా ఈ కేవైసీ కూడా చేయించుకొనవలెను. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'జాతీయ డిజిటల్ అగ్రికల్చరల్ మిషన్ -అగ్రీ స్టాక్" ప్రాజెక్ట్ పేరుతో "ఫార్మర్ రిజిస్ట్రీ" జరపబడు తుంది. ఈ రిజిస్ట్రేషన్‌లో రైతుకు 14 సంఖ్యల గల ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (యూనిక్ కోడ్) ఇవ్వబడుతుంది. రైతు సేవ కేంద్రాల ద్వారా ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగు నని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సహాయక సిబ్బంది బాబు, గాయత్రి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహిళలకు అక్షరాభ్యాసంపై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిలకచర్ల, ఎర్రగూడెం, చెంచుబోడు నందు మంగళవారం ఎన్ఆర్‌విల్ఎం సంబంధించి బ్రాక్ సీనియర్ స్పెషలిస్ట్ ఉషారాణి మాట్లాడుతూ చెంచుగూడెంలోని ప్రజల మహిళలు అక్షరాభివృద్ధితోపాటు ప్రభుత్వ పథకాలు అందుకని ఉపాధి అవకాశాలు పెంచుకొని వారి కుటుంబాలను నడిపించాలని ఆమె కోరారు. అనంతరం చిలకచర్ల గూడెంలో సమావేశం ఏర్పాటు చేసి ఆమె మహిళలతో మాట్లాడుతూ కుటుంబంలోనీ బాలురు, బాలికలతో ముచ్చటిస్తూ వారిని అక్షరాస్యులుగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్, ఉన్నతి డైరెక్టర్ జి.రాజ ప్రతాప్, ఐబి ప్రాజెక్ట్ ఎల్.వాల్మీకి, డీయుసి బాలసుబ్రమణ్యం, ఎర్రగొండపాలెం ఏరియా కోఆర్డినేటర్ డి.దానం, స్థానిక ఏపిఎం, సీసీలు పాల్గొన్నారు.




## మోగా డిఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో గత ఏడేళ్లుగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఒంగోలు పట్టణంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పుడూ భర్తీ చేస్తారో కూటమి ప్రభుత్వం సృష్టంచేయాలని డిమాండ్ చేశారు. మోగా డిఎస్సీ పై కాలయాపన తగదని వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన మోగా డిఎస్సీ లో ప్రకాశం జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దీనిపై ప్రజాప్రతినిధులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సమవేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.వి.పిచ్చయ్య, కె.ఎఫ్. బాబు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి. కిరణ్, పి. నరేంద్ర, జీ. కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ బయటకు తీస్తే హెల్మెట్ తప్పనిసరి లేకుంటే ఫైన్: సిఐ



చీమకుర్తి, మేజరన్యూస్: బైక్ బయటకు తీస్తే హెల్మెట్ తప్పనిసరిగా ఉండాల్సిందేనని, లేకుంటే జరిమానాలు విధించడం జరుగుతుందని చీమకుర్తి సీఐ ఎం.సుబ్బారావు వాహనదారులను హెచ్చరించారు. చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు ఆదేశాల మేరకు మంగళవారం చీమకుర్తి పట్టణంలోనే స్టేట్ బ్యాంకు వద్ద చీమకుర్తి ఎస్సై యు.వి కృష్ణయ్య ఆధ్వర్యంలో 15మంది హెల్మెట్ ధరించని వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారి సంఖ్య క్రమంగా పెరుగుతుందని, అలాగే సగానికి పైగా రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్న వారిలో హెల్మెట్ లేని వల్లే ప్రాణాలు విడుస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. వాహనదారుల భద్రత దృష్య ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం చేసినట్లు చీమకుర్తి పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలలో ఏఎస్ఐ నరసింహారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్స్ స్వామిరెడ్డి, రామకృష్ణ మరియు పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌కు మోటార్ అందజేత

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక మోడల్ స్కూల్‌లో నీటి సమస్యతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న రిటైర్డ్ ఉపాధ్యాయులు సింగారెడ్డి రూ.10 వేలు, ఐతా సుబ్బయ్య రూ.4 వేలు కలిపి విద్యుత్ మోటార్‌ను ప్రధానోపాధ్యాయురాలు పద్మావతికి మంగళవారం అందజేశారు. అలాగే విద్యార్థులకు రూ.2500లు విలువ చేసే పెన్నులు పంపిణీ చేశారు. మోటార్ అందజేసిన సింగారెడ్డి, ఐతా సుబ్బయ్యలను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎమ్‌సి చైర్మన్ పి.మోహన్, ఉపాధ్యాయులు ఉన్నారు.



# పేదల సొంతింటి కల సాకారం చేయాలి: బీఆర్ గౌస్

### చింతల వద్ద టిడ్కో గృహాలను సందర్శించిన కాంగ్రెస్ బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గడిచిన 10 సంవత్సరాల కాలంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పేదవారికి గృహాలు అందించటంలో తీవ్రంగా విఫలమయ్యాయని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బి.ఆర్.గౌస్ ధ్వజమెత్తారు. మంగళవారం ఉదయం స్థానిక చింతల దగ్గర 90శాతం నిర్మాణం పూర్తయి దాదాపు ఏడు సంవత్సరాలు పాటు నిరుపయోగంగా పడి ఉన్న టిడ్కో ఇళ్ల వద్దకు కాంగ్రెస్‌పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బిఆర్ గౌస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం టిడ్కో కట్టడాలను పరిశీలించి, నిరసన తెలియజేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్‌రెడ్డి హయాంలో పేదలకు ఇంద్రమ్మ గృహాలను మంజూరు చేశారని ఆ తర్వాత వచ్చిన టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఒంగోలు నగరంలో పేదవారికి ఒక ఇల్లు కట్టించలేక పోయారన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి త్వరితగతిన చర్యలు చేపట్టి టిడ్కో గృహాలను మరమ్మత్తులు చేసి, నిలిచి పోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి, మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కో చైర్మన్ వద్దండి మల్లికార్జునరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు ఉంగరాల శ్రీను, యువజన కాంగ్రెస్ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు రాయపాటి గిడియన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేటి మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండుప్రోలు ప్రసాద్, షేక్ కరీం భాషా, షేక్ ఖాజా ఖాన్ పాల్గొన్నారు.



# ఏకపాత్రాభినయ పోటీలు కరపత్రాలు ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల 91వ నెల (జనవరి 2025)కార్యక్రమాలకు సంబంధించి జాతీయస్థాయి ఏకపాత్రాభినయ పోటీల కరపత్ర ఆవిష్కరణను మంగళవారం ఒంగోలు నగరపాలక సంస్థకమిషనర్ కే.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేది కళాకారులు అని తెలియజేశారు. అనంతరం కార్యక్రమం వివరాలను జిల్లా రంగభూమి సంఘ ప్రతినిధులు తెలియజేస్తూ 11వ తేదీ రెండవ శనివారం సాయంత్రం 4 గంటల నుండి ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఒంగోలులో జాతీయస్థాయి ఏకపాత్రాభినయ పోటీలు(వీరబాహుడు, దుర్యోధనుడు, హరిచంద్ర) పాత్రలకు సంబంధించినటువంటి పోటీలు జరుగుతాయని అనంతరం రాత్రి 7గం.లకు బహుమతి ప్రదాన సభ జరుగుతుందని ఈ సభలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి ఛైర్మెన్ మన ఒంగోలు వాసి పొడపాటి తేజశ్వి పాల్గొని వీరి చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందించ డం జరుగుతుంది అని, కళాకారులు, కళాభిమానులు, కళాపోషకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్, కోశాధికారి ధేనువకొండ సుబ్బయ్య, సభ్యురాలు ఏల్చూరి అనంతలక్ష్మి, శేషరత్నం, వాకా సంజీవరెడ్డి, దిగ్విజయ్, యం.వి.వి పి. బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# 18న లెజెండరీ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

### టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపు



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని లెజెండరీ రక్తదాన శిబిరం పేరుతో ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం పట్టణంలోని టిడిపి, జనసేన, బిజెపి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించు కొని ఈనెల 18న పట్టణంలోని సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న లెజెండరి రక్తదాన శిబిరంలో యువత ఎక్కువ సంఖ్యలో భాగస్వాములై రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పందిటి హరీష్, కొండిశెట్టి రమణయ్య, ఎలమందల రహీముల్లా, దర్శి ఏడుకొండలు, షేక్ ఖాజా రంతుల్లా, డివి.మనోహర్, మన్నం రమణయ్య, పీస్ రంతుల్లా, సంధాని, వేమూరి నవీన్, షేసం మోషే, తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి: డిఈఓ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని డిఈఓ కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన మండలంలోని లింగంగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వంద రోజుల షెడ్యూల్ను ఏర్పాటుచేసి స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు ఉపాధ్యాయులు అండగా నిలిచి వారు పదో తరగతి ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు.కార్యక్రమంలో ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు ఎం.రామారావు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.






## కులగణన సర్వేలో తప్పులు సరి చేయాలి

### కెవిపిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి రఘురామ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఎల్బీజీ భవన్ నందు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడుతూ కుల గణన వివరాలను గ్రామ వార్డు సచివాలయాల్లో అభ్యంతరాల కొరకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ నోటిఫికేషన్ చేస్తూ ప్రతి సచివాలయంలో సంభదిత సమాచారం పెట్టింది. అయితే ఈ కులగణన వివరాలలోని మతము, కులము అనే కాలంలో అనేక తప్పులుగా నమోదు చేసి వివరాలు వెల్లడించారు. ఈ తప్పులు పట్ల దళితుల్లో భయాందోళనలు ఉన్నాయని, కెవిపిఎస్ ప్రకాశం జిల్లా కమిటీ సచివాలయాల వద్ద చేసిన సర్వేలో వెల్లడైందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు, వేశపోగు మోజేష్ పాల్గొన్నారు.

## కోవూరు, పందలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కోవూరు, పందలపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో జరిగింది. వి.రాము మాట్లాడుతూ రైతులు ఎక్కువగా పొగాకు సాగు మీద మొగ్గు చూపుతున్నారు కావున పొగాకు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు అయిన శనగ, నువ్వు, పెసర,ధనియాలు ఇతర పంటలు వేసుకోవాలని ఒక పంటలో నష్టం వస్తే వేరే పంటలో ఆదాయం తీసుకోవచ్చని తెలిపారు, కార్యక్రమంలో మార్కెటింగుశాఖ నుండి బి.ప్రవీణ్, కోవూరు, పండలపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.నాగరాజు, జి.రోజీ పశు సంవర్ధక సహాయకారి వి.వేణు, రెండు గ్రామాల పెద్దలు నాదెండ్ల వెంకట రమణయ్య, కంజుల రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా రెజ్లింగ్ పోటీలకు చీమకుర్తి గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుడి ఎంపిక

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్ పోటీలకు చీమకుర్తి పట్టణానికి చెందిన గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుడు ఉమామహేశ్వరరావు ఎంపిక కావటం జరిగింది, 2025 జనవరి 10 నుంచి 12వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని గురు కాశి యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ పోటీలకు ఎంపీ కావడం జరిగిందని గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్ & కోచ్ వెంకట్ తెలియపరిచారు.



# యువత ఉపాధి కల్పన దిశగా అడుగులు: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పరిశ్రమల స్థాపనతో ఉత్పాదకత పెరుగుతుందని తద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. పరిశ్రమలు, పంచాయతీరాజ్, డ్వామా, డిఆర్‌డిఏ, ఆర్డబ్ల్యూఎస్‌లలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. బాపట్లను అభివృద్ధి చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. అధికారులు నిర్లిప్తంగా ఉంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిబద్ధతతో పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని అధికారులకు సూచించారు. విత్తనాలతో డీజిల్ ఉత్పత్తి చేసే పరిశ్రమ కొరిశపాడులో రూ. 245.66 కోట్లతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. 500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కర్లపాలెం మండలంలో రూ.120కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటు కానున్నదని, 800 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. చీరాల ఇండస్ట్రియల్ క్లస్టర్‌లో రూ.10 కోట్లతో వైద్యరంగానికి అనుబంధమైన యూనిట్ స్థాపనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఇప్పటివరకు 36,100 దరఖాస్తులు రాగా, 2,649 మందికి యూనిట్లు మంజూరు చేశామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల విద్యుత్ కనెక్షన్‌ల సర్వే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 45,482 విద్యుత్ కనెక్షన్లు పరిశ్రమల కేటగిరీలో ఉండగా, ప్రస్తుతం 8,265 కనెక్షన్లను సర్వే పూర్తి చేయడంపై ఆరా తీశారు. సర్వేలో జాప్యం ఉండరాదని ఆదేశించారు. పొదుపు మహిళల జీవనోపాధి పెంచడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లగ్ పత్ దీదీ పథకం కింద మహిళలకు విస్తృతంగా రుణ సదుపాయం కల్పించాలన్నారు. బ్యాంక్ రుణాలు, స్త్రీ నిధి రుణాల పంపిణీలో లక్ష్యాలు చేరుకోవాలన్నారు. సంఘాల్లోని మహిళల ఉత్పత్తులకు ఆన్ లైన్ మార్కెట్ ను వేదికగా కల్పించాలన్నారు. ఆన్ లైన్ ద్వారా ప్రజలందరికీ వారి ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకునిరావాలన్నారు. పల్లె పండుగ పనులు త్వరగా పూర్తిచేసి, జనవరి నెలాఖరులో ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోలని కలెక్టర్ చెప్పారు. జిల్లాకు 656 పనులు మంజూరు కాగా, కేవలం 260 పనులు మాత్రమే పూర్తి కావడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. సంక్రాంతి నాటికి పనులు పూర్తి కావాలన్నారు. జిల్లాలోని అన్ని పంచాయతీలలో 3,133.63 కిలోమీటర్ల పొడవున అంతర్గత రహదారులు ఉన్నాయని చెప్పారు. అందులో సిసి రోడ్లు 1,144.61 కిలోమీటర్ల మేర నిర్మించినట్లు వివరించారు. మరో 74.22 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మించాల్సి ఉందన్నారు. మార్చి నెలాఖరునాటికి మరో 45.78 కిలోమీటర్ల దూరం సిసి రోడ్ల నిర్మాణానికి అధికారికంగా మంజూరు చేస్తామన్నారు. చీరాల వాడరేవు నుంచి సూర్యలంక వరకు తీరం వెంబడి గ్రామాలను అనుసంధానిస్తూ సిసి రోడ్లు నిర్మించాలన్నారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. రోడ్ల నిర్మాణానికి తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. సముద్ర తీరం వెంబడి రహదారిని అభివృద్ధి చేస్తే పర్యాటకంగా ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తుందన్నారు. పనులు లేవని బాపట్ల జిల్లా నుంచి నిరుపేదలు వలసలు వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ చెప్పారు. ముఖ్యంగా పేదరికంలో ఉన్న ఎస్టీలందరికీ జాబ్ కార్డులు జారీ చేసి వారికి ఉపాధి చూపాలన్నారు. 654 సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా, కేవలం 239 రోడ్లు మాత్రమే నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు. రహదారుల నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు పని కల్పించాలన్నారు. గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు జరగాలంటే ఉపాధి హామీ పథకం ద్వారా సాధ్యమన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన తొమ్మిది అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సురక్షితమైన తాగునీరు ప్రతి గృహానికి పంపిణీ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. జిల్లాలో 3,64,788 గృహాలు ఉండగా, 1,48,361 గృహాలకు ట్యాప్ కనెక్షన్లు ఉన్నాయని, మిగిలిన 2,16,427 గృహాలకు ట్యాప్ కనెక్షన్లు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ క్రమంలో జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో రూ.587.55 కోట్ల నిధులు జిల్లాకు విడుదల అయ్యాయన్నారు. 1,420 పనులు చేయడానికి ఈ నిధులు మంజూరు కాగా, రూ.38.76 కోట్లతో 325 పనులు మాత్రమే పూర్తి చేయడంపై ఆరా తీశారు. మిగిలిన నిధులు వినియోగానికి ప్రత్యేక అనుమతి పొందేలా ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు. నిధులు రాగానే కృష్ణ బ్యారేజీ, ఎన్ ఎస్ పి, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నుంచి నీటిని ప్రతిరోజు, ప్రతి గృహానికి సరఫరా చేయడం లక్ష్యం అన్నారు. 406 సామాజిక మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా, 211 పూర్తి చేయగా, 86 పురోగతిలో ఉన్నాయన్నారు. మిగిలిన 109 సామాజిక మరుగుదొడ్ల నిర్మాణ ప్రారంభించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామ సచివాలయాలు, పాఠశాలలు, బస్టాండ్లు, ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని లేకుంటే తక్షణమే నిర్మించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# రుణాల మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బీసీ యాక్షన్ ప్లాన్ 2024-25 పరిధిలో ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద బ్యాంకులకు కేటాయించిన రుణాల మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా బ్యాక్వర్డ్ క్లాసెస్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బిసి యాక్షన్ ప్లాన్ 2024-25 కింద ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం అమలుపై ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీసీ యాక్షన్ ప్లాన్ 2024-25 కింద ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకంలో భాగంగా పేద కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించేలా జిల్లాకు 1,195 యూనిట్లు, అలాగే ఆర్థికంగా వెనుకబడిన కులాలకు (ఈడబ్ల్యూఎస్) సంబంధించి ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద జిల్లాకు 483 యూనిట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. అలాగే నిరుద్యోగ యువకులకు రాష్ట్ర ప్రభుత్వం జనరిక్ మెడికల్ షాపులను ఏర్పాటు చేయడం జరుగుతోందని, యూనిట్ కాస్ట్ 8 లక్షలు ఉండగా, సబ్సిడీ 4 లక్షలు, బ్యాంకు రుణం 4 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకు వారీగా, బ్రాంచ్ వారీగా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. చిత్తశుద్ధితో పనిచేసి ఆయా బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్, బ్యాంకర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్హత కలిగిన ప్రతి లబ్దిదారునికి రుణాలు మంజూరు చేసేలా బ్యాంకర్లు కృషి చేసి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు. ఈనెల 8 నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో సైట్ ఓపెన్ కావడం జరుగుతుందని, మీసేవ, సచివాలయంలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, ఎల్.డి.ఎం రమేష్, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

**మొదటి పేజీ తరువాయి** అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములకు అనుకొని ఉన్న ప్రైవేటు భూములను కొనుగోలు చేసి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి వాటిలో రోడ్డు నిర్మాణం చేపట్టారని, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారి వద్ద నుంచి భూములను స్వాధీనం చేసుకొని వాటిని ప్రజల, ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా రూపొందిస్తామని తెలిపారు. స్థానిక డిఎస్పీ కార్యాలయం ఎదుట బందిలదొడ్డిని కొంతమంది అన్యాక్రాంతం చేసుకున్నారని విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం త్వరలో మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. బాపట్ల పుర ప్రజలకు మంచినీటి సమస్య ఉందని, ఆ సమస్యను తీర్చడానికి అమృత్ పథకం కింద 20 కోట్లు మంజూరయ్యాయని, వాటిని ఆర్‌డబ్ల్యూఎస్ పథకం కింద మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. తాగునీరు సమస్యను తీర్చడానికి మరొక వాటర్ ట్యాంక్‌ను ప్రతిపాదించడానికి స్థల సేకరణలో ఉన్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొంతమందిని భయభ్రాంతులకు గురిచేసి స్థలాలు దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వాటిని రెవెన్యూ సదస్సుల ద్వారా తిరిగి వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని టీచర్స్ కాలనీ, హనుమంతరావు కాలనీలో స్థలాలు దొంగ రిజిస్ట్రేషన్లు జరిగాయని తమ దృష్టికి వచ్చిందని, వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన పట్టణంలో స్థానిక ఏరియా వైద్యశాలను వంద పడకల నుంచి 300 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వైద్య పరీక్షలకు స్కానింగ్ సెంటర్‌కి ప్రతిపాదనల పంపామని చెప్పారు. పట్టణ మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చే విధంగా మున్సిపల్ కార్యాలయంలోని ఖాళీ స్థలం రెండు అంతస్తులుగా నిర్మించి కింద షాపింగ్ మాల్‌కు పైన ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంపీ సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర నిధులకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పట్టణంలో భక్తులకు అందుబాటులో ఉండే విధంగా త్వరలో శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయాలు నిర్మించి తీరుతామన్నారు. ప్రతి ఒక్కరికి అభిప్రాయం, భావ ప్రకటన, స్వేచ్ఛ హక్కు ఉంటుందని అలాగని వ్యక్తిగత జీవితాల్లోకి తొంగి చూడటం మీడియా రంగానికే తలవొంపు తెస్తుందని అన్నారు. ఎవరు అవినీతి చేసినా ఉపేక్షించేది లేదని నాయకులైన అధికారులైనా చర్యలు తప్పవని తెలియజేశారు.



# క్విస్ ఫెస్ట్ - 2025 పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో జరిగే క్విస్ ఫెస్ట్ 2025ను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు క్విస్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్. సూర్య కల్యాణ్ చక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎన్. శ్రీగాయత్రి తెలిపారు. క్విస్ ఫెస్ట్ 2025 పోసర్ట్‌ని కళాశాలలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఏటా ఫెస్ట్‌ని ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది నేషనల్ లెవెల్‌లో జరగుతుందని, వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. రివైవ్, రీ యూజ్, రీ సైకిల్ అనే కాన్సెప్ట్‌తో పర్యావరణహితంగా ప్రాజెక్ట్‌లు, పేపర్ ప్రజంటేషన్స్, క్విజ్, టెక్నికల్ ఎక్స్ పో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పాటల పోటీలు, డ్యాన్సులు, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, గెలుపొందిన వారికి జ్ఞాపికలు, నగదు బహుమతి, ప్రశంస పత్రాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. వైవి. హనుమంతరావు, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ డి.సమీర్ కుమార్, ఫెస్ట్ కోఆర్డినేటర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# తప్పు చేస్తే వేటు తప్పదు

**మొదటి పేజీ తరువాయి** ఆర్ఐ పురుషోత్తమ్‌రెడ్డిని కూడా సస్పెండ్ చేసినట్లు చెప్పారు. ఈనెల 4న కనిగిరి మండలంలోని పునుగోడు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. మ్యుటేషన్ చేయడానికి తహశీల్దార్ లంచం డిమాండ్ చేస్తున్నారంటూ దానికి సంబంధించిన ఫోన్‌కాల్ రికార్డింగ్ సంభాషణను సదరు అర్జీదారుడు కలెక్టర్‌కు వినిపించారు. దీనిపై కలెక్టర్ విచారణ చేయించారు. అర్జీదారుని నుంచి లంచం డిమాండ్, దురుసు ప్రవర్తన నిజమేనని ఉన్నతాధికారులు సమర్పించిన ప్రాథమిక నివేదిక ఆధారంగా తహశీల్దార్, ఆర్ఐ, విఆర్‌ఓను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# డాక్టర్ సీతారామయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పట్టణంలోని ప్రముఖ వైద్యులు, తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ సీతారామయ్యకు టిడిపి శ్రేణులు పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చుండి శ్యాం, టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి భాగం ఒంగోలు పార్లమెంటరీ అధికార ప్రతినిధి పాటిబండ్ల రాజశేఖర్, తదితరులు ఆయనను కలిసి బొకే అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## రాకేష్‌ను సన్మానించిన పందిటి హరీష్



పామూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డూండి రాకేష్‌ను టిడిపి యువ నాయకులు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పందిటి హరీష్ ఘనంగా సన్మానించారు. విజయవాడలోని వన్ టౌన్‌లోని గాంధీజీ మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఆర్టీసి డ్రైవర్‌ను పరామర్శించిన మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: ఏపీఎస్ ఆర్టీసి కనిగిరి డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ బస్సు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతున్న ఎస్‌కె ఖాజా సాహెబ్‌ను కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మంగళవారం వారి గృహంను సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించారు.తన వంతు ఎలాంటి సహాయం కావాలన్నా అందిస్తానని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రమాదానికి గురైనప్పుడు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం చేయాలని కోరారు. ఆయన వెంట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి యూనిట్ ప్రెసిడెంట్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు: సిఐ సురేష్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్, చిన్న మసీదు వీధి వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వాహనదారులను దుఖాణ యజమానులను గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ మందలించారు. రోడ్డుకు ఇష్టానుసారంగా అడ్డంగా పెట్టిన వాహనాలను తొలగింప చేశారు. పట్టణంలో ట్రాఫిక్ రద్దీ అత్యధికంగా ఉన్న నేపథ్యంలో ఉద్దేశపూర్వకంగా ఎవరైనా ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ సురేష్ ప్రజలను వాహనదారులను హెచ్చరించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదని స్థానిక దుకాణదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## వేరుశనగ రైతులకు శిక్షణ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త డా.ప్రసాద్ బాబు ఆద్వర్యంలో మండలంలో అలగాయపాలెం, బట్టి సోమయపాలెం, టెంకాయచెట్లపాలెం గ్రామాల్లో వేరుశనగ పంటపై తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.శాస్త్రవేత్త మాట్లాడుతూ వేరుశనగలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమలో శాస్త్రవేత్తలు డా.వెంకటేష్, డా.జ్యోతి, మాయాంక్, డా.శ్రీరంగ మండల వ్యవసాయాధికారిణి తిరుమల జ్యోతి, వి.ఏ.ఏ వంశీ, రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పింఛన్లు రూ.15 వేలు పొందుతున్న వారికి అర్హత పరీక్షలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్యులు ఆరోగ్య పింఛన్ల లబ్ధిదారుల గృహాలకు వెళ్లి వారి అర్హతను పరిశీలించారు.జిల్లా వైద్యశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా బి శ్రీనివాసరావు ఎమ్ డి, బి ఎన్ వి జయకృష్ణ ఆర్థో,వెల్లటూరు పీహెచ్ సి వైద్యురాలు డా రామలక్ష్మి లు లబ్ధిదారుల నివాసం వద్దకు వెళ్ళి పరీక్షలు జరిపి నివేదికను పై అధికారులకు పంపించారు.ఆరోగ్య పింఛన్ల లో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో చేపట్టిన వైద్య పరీక్షలు లబ్ధిదారులను ఆందోళన కు గురిచేసింది.ఇప్పటి వరకు నెలకు రూ 15 వేలు అందుకుంటున్న వారు ఒక్క భట్టిప్రోలు గ్రామంలో నే 10 మంది ఉండగా మండల వ్యాప్తంగా 48 మంది వున్నారు. గతంలో వైద్య పత్రాలు పొందిన వారు అప్పటి వారి ఆరోగ్య పరిస్థితి ని బట్టి వైద్యులు ఎంత పర్సెంట్ ఇవ్వాలో అప్పటి వైద్యులు ఇవ్వడం జరిగింది.కాల క్రమంలో చికిత్స పొందుతూ ఆరోగ్యం మెరుగైన వారికి ప్రస్తుత వైద్య బృందాలు చేపట్టిన పరిశీలనలు వ్యాధి పర్సెంట్ తగ్గించే అవకాశం ఉంటుంది.దీంతో కొందరు పొందుతున్న పింఛన్ల లో కోత విధించే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు ప్రతీ నెలా రూ 15 వేలు పొందుతూ పరిశీలనల తరువాత సగానికి పైగా కోల్పోవాల్సి వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారు.ఈ పరిశీలించేదేదో ముందే చేసి అర్హత ఉన్న వారికి మాత్రమే పింఛన్ పెంచి ఇచ్చినట్లైతే నేడు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేది కాదు కదా అంటూ పలువురు ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారు.ఇప్పటికే అన్ని పింఛన్లు పెంచి ఓ ప్రక్క సమయానికి అందిస్తూ పేరు తెచ్చుకున్నకూటమి ప్రభుత్వం చంద్రునికి మచ్చ లాగా ఆరోగ్య పింఛన్ల పరిశీలన తయారైంది.దీనంతటికీ మూలలను లాగి,సర్టిఫికేట్ మంజూరు చేసిన వారి పైన చర్యలు తీసుకోవాలని, అప్పుడే మరో సారి తప్పు చేయడానికి ఏ ఒక్కరూ సాహసించరని పలువురు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ లు,ఆశా కార్యకర్తలు,సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు వన్నెంపల్లి నారాయణ 10వ వర్ధంతి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక జూనియర్ కళాశాలలో సీనియర్ పాత్రికేయులు (లెక్చరర్)గా పనిచేసిన వన్నెంపల్లి నారాయణ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహాలక్ష్మమ్మ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ప్రిన్సిపాల్ మహాలక్ష్మి మాట్లాడుతూ మా తండ్రి వన్నెంపల్లి నారాయణ చాలా పేదరికంలో నుండి వచ్చారని1937 జన్మించారని. 2015 రిటైర్డ్ అయిన అనంతరం పాత్రికేయుగా పనిచేస్తూ మరణించారని తెలియజేశారు. తొలుత ఉపాధ్యాయునిగా, అధ్యాపకునిగా, పనిచేసి రిటైర్డ్ అయిన తర్వాత ఖాళీగా ఉండకుండా పలు దినపత్రికలలో జర్నలిస్టుగా పనిచేశారని జర్నలిస్టు సోదరులందరికీ కూడా మా నాన్నగారైన నారాయణ సుపరిచితులు అన్నారు. విద్య పట్ల తనకున్న మమకారంతో ఎన్నో కష్టనష్టాలు వచ్చిన తన పిల్లలైనా మమ్మల్ని ప్రతి ఒక్కరిని అత్యున్నత స్థానంలో ఉంచి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపరిచేలా ఎప్పటికప్పుడు మా అభ్యున్నతి కోసం పాటుపడ్డారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వార్త జర్నలిస్ట్ డిపి యేసయ్యా మాట్లాడుతూ నారాయణతో తనకున్న అనుబంధం ఎనలేనిదని విద్య పట్ల పేదల పట్ల తనకున్న ఆసక్తి ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దదోర్నాల మండల పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తర్లుపాడు మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రాయించి ఎస్‌టియుతో ప్రచురింపబడిన 10 తరగతి స్టడీ మెటీరియల్‌ను మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 100 మంది పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఎస్‌టియు మండల అధ్యక్షుడు కసెట్టి జగన్ బాబు, జనరల్ సెక్రెటరీ షేక్ నజీర్ అహ్మద్ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ఎస్‌టియు అధ్యక్షులు కశెట్టి జగన్ బాబు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి అత్యంత కీలకమని విద్యార్థులు నిర్దష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని పట్టుదలతో రాణించాలని, విద్యార్థులు ఈ మెటీరియల్ వినియోగించుకుని మంచి మార్కులు సాధించాలని, ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి.ఆనంద్ మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులలో ఉన్నత స్థాయికి చేరిన వారిలో కసెట్టి జగన్ బాబు ఒకరిని, అలాగే ఈ ఎస్‌టియు ఆధ్వర్యంలో ముద్రించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేయడం అభినందయమన్నారు. విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకొని మంచి మార్కులు సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జనరల్ సెక్రెటరీ షేక్ నజీర్ అహ్మద్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఇఓ కొండారెడ్డిని ప్రశంసించిన రాష్ట్ర సమగ్రశిక్ష డైరెక్టర్ శ్రీనివాసరావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పాఠశాల యాజమాన్య కమిటీల శిక్షణ నిర్వాహణలో డాక్యుమెంటేషన్ అద్భుతంగా ఉన్నట్లు రాష్ట్ర సమగ్రశిక్ష పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు మండల విద్యాశాఖ అధికారి రాజాలకొండారెడ్డిని ప్రశంసించి అభినందించారు. విద్యావ్యవస్థలో పాఠశాల విద్యాకమిటీలు కీలకమని మండల స్థాయి, పాఠశాల స్థాయి యాజమాన్య కమిటీలకు నిర్వహించిన శిక్షణ డాక్యుమెంటేషన్ బాగున్నట్లు వీటివలన చక్కని ఫలితాలు వస్తాయని మంచి అవగాహన శిక్షణ కల్పించినందుకు ఎంఇఓ కొండారెడ్డిని సమగ్రశిక్ష పథక సంచాలకులు అభినందించారు. అదేవిధంగా సిఎస్ పురం మండలంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలపై సమగ్రశిక్ష అదనపు సంచాలకులు రవీంద్రనాథ్ రెడ్డి, ప్రసన్నకుమార్ ఎంఇఓను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఎంఇఓలు డి.రామిరెడ్డి, శ్రీనివాసాచారి, బి.నరసింహారావు, రమాదేవి ఉన్నారు.

## రాయితీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి: ఎంపిడివో వెంకటరమణ



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: బీసీ కార్పొరేషన్ రాయితీ రుణాలకు అర్హత ఉన్న ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఎమ్ పీ డీ ఓ ఎస్ వెంకట రమణ మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీ సీ(ఏ)4 యూనిట్లు,రూ 8 లక్షలు,బీసీ( బి)18 యూనిట్లు రూ 34 లక్షలు,బీసీ డి 4 యూనిట్లు రూ 7 లక్షలు,ఈబీసీ 1 యూనిట్ రూ 2 లక్షలు, కమ్మ 2 యూనిట్స్ రూ 3.50లక్షలు, ఆర్యవైశ్య 1 యూనిట్ రూ 2 లక్షలు గా తెలిపారు.ఈ నెల 8 నుంచి 16 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎండిఓ తెలిపారు.

## మున్సిపాలిటీలోని బీసీలకు రుణాలు

దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలో బీ.సీ యాక్షన్ ప్లాన్ 2024-25 సంవత్సరముకు సంబంధించి ఓ.బి.ఎం.ఎం.ఎస్ స్వయం ఉపాధి ద్వారా 24 యూనిట్స్ ఇచ్చియున్నారని కమిషనర్ మహేశ్వర రావు తెలిపారు. ఈ.డబ్ల్యూ.ఎస్ యాక్షన్ ప్లాన్ వీటికి సంబంధించి ఓ.బి.ఎం.ఎం.ఎస్ ఆన్లైన్ పోర్టల్ నందు ఆన్లైన్ అప్లికేషన్స్ ఈనెల 8వ తేది నుండి 16 వరకు స్వీకరించబడును. బీ.సీ, ఈ. డబ్ల్యూ.ఎస్ కు చెంది వయస్సు 21 నుండి 60 సంవత్సరములు మధ్య ఉన్నవారు ఆసక్తి కలిగిన ఎడల ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకొనవచ్చునని కమిషనర్ తెలిపారు.

## బీసీలకు రుణాలు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలో బీసీ యాక్షన్ ప్లాన్ 2024-25 సంవత్సరానికి సంబంధించి ఓ.బి. ఎం.ఎం.ఎస్ స్వయం ఉపాధిద్వారా 22 యూనిట్స్ గాను 41 లక్షలు టార్గెట్ ఇచ్చియున్నారని యంపిడిఓ కృష్ణ మూర్తి తెలిపారు. ఈ.డబ్ల్యూ.ఎస్ యాక్షన్ ప్లాన్ 2024-25 సంవత్సరంకు సంబంధించి 14 యూనిట్స్ కు 16 లక్షలు టార్గెట్ ఇచ్చి ఉన్నారు. వీటికి సంబంధించి ఓ.బి.ఎం.ఎం.ఎస్ ఆన్లైన్ పోర్టల్ నందు ఆన్లైన్ అప్లికేషన్స్ ఈ నెల 8వ తేది నుండి 16వ తేది వరకు స్వీకరించబడు ను. బీసీ, ఈ.డబ్ల్యూ. ఎస్‌కు చెంది వయ స్సు 21 నుండి 60 సంవత్సర ములు మధ్య ఉన్నవారు ఆసక్తి కలిగిన వారు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకొనవచ్చునని యంపిడిఓ తెలిపారు.

## హెచ్‌ఎంపివి కేసులపై సమీక్ష సమావేశంలో



బాపట్ల, మేజర్‌న్యూస్: కమిషన్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ హెచ్‌ఎం పీవీ కేసుల సన్నద్ధతపై జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఏపీలో ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు కాలేదని ప్రజలు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని చిన్నపిల్లలు వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జలుబు, జ్వరంతో బాధపడుతున్న వాని గుర్తించి వెంటనే వారికి సరైన చికిత్స ఇవ్వాలని అత్యవసరమైతే హయ్యర్ సెంటర్లకు రెఫర్ చేయాలని నవజాతి శిశువులు ఐదు సంవత్సరాల లోపు పిల్లలు, ఆస్తమా ఊపిరితిత్తులు వ్యాధులతో బాధపడుతున్న క్రానిక్ డిసీస్ బాధపడుతున్న వారు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపట్ల ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాలని అలాగే ప్రతి హాస్పటల్ నందు చిన్న పిల్లల వార్డులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని తగిన ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల జిల్లా నుండి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ ప్రోగ్రాం ఆఫీసర్లు ,డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరిక్షన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్, ఏరువా మల్లికార్జున రెడ్డి ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబును మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మరెడ్డి మల్లారెడ్డి, కటిక దానం, చిట్టే శివారెడ్డి, ఎలకపాటి చెంచయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి నాగార్జునను కలిసిన వైసిపి నాయకులు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని వైయస్ఆర్సీపీ కార్యాలయంలో మంగళవారం జిల్లా నూతన వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన బొట్ల సుబ్బారావు మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి, బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షులు మేరుగా. నాగార్జున ను మర్యాదపూర్వకంగా కలసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ మాజీ చైర్మన్ ఇనగంటి. పిచ్చిరెడ్డి, సంతనూతలపాడు, నాగులుప్పలపాడు మండలాల వైసీపీ అధ్యక్షులు దుంపా చించిరెడ్డి, పి.శివన్నారాయణ, వైసీపీ నాయకులు వి.కోటిరెడ్డి, పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మెషిన్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఐటీ చదువుతున్న విద్యార్థులకు మెషిన్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్, ఆవిష్కరణలు, అనువర్తనాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్.వి.ఆర్ అండ్ జె.సి కళాశాలకు చెందిన ప్రొఫెసర్ ఏన్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో మెషిన్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్ టెక్నాలజీలు ప్రపంచాన్ని ఏ విధంగా మలుస్తున్నాయి, ఈ రెండు సాంకేతిక రంగాల సమ్మేళనం ఎన్నెన్ని కొత్త ఆవిష్కరణలకు కారణమౌతుం దో, కంప్యూటర్ విజన్ ద్వారా డిజిటల్ ఇమేజెస్ మరియు విడియోలను విశ్లేషించి మెషిన్ లెర్నింగ్ మోడళ్ల సహాయంతో ఏ విధంగా అనువర్తనాలను అభివృద్ధి చేయగలమో వివరించారు. విద్య, వైద్యం, ఆటోమొబైల్, వాణిజ్య, వ్యాపార, సామాజిక మాధ్యమాలు మరియు అనేక ఇతర రంగాలలో మెషిన్ లెర్నింగ్, కంప్యూ టర్ విజన్ టెక్నాలజీలు విస్తృతంగా ఉపయోగపడు తున్నాయో విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండ్ డాక్టర్ ఎం.శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మెషిన్ లెర్నింగ్ మరియు కంప్యూటర్ విజన్‌లో పట్టు సాధించడం ద్వారా మరిన్ని ఉద్యోగ అవకాశాలు త్వరితగతిన సాధించగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.కె.మూర్తి, డీన్ అకడమిక్స్ డాక్టర్ సి.వి.సుబ్బారావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, సిఎస్ఐటి హెచ్ఓడి ఏన్.శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ బి.రాజేశ్వరి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫారం లేక ఎండుతున్న పైర్లు

- అధికారుల చుట్టూ తిరిగినా కనికరించడం లేదంటున్న గ్రామ ప్రజలు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవ చూపాలని గ్రామ ప్రజల వేడుకలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బెల్లంకొండవారిపాలెం గ్రామంలో గత ఐదు నెలల క్రితం రెండు ట్రాన్ఫారాలు రాగి తీగ చోరీకి గురి కావడం జరిగింది. గ్రామ ప్రజలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు చోరీ గురైన ట్రాన్ఫారం స్థానంలో కొత్త ట్రాన్ఫారాలు మంజూరు కోసం రైతులు గత ఐదు నెలల నుంచి మండల విద్యుత్ అధికారులు చుట్టూ తిరుగుతూ ఉన్నారు. అధికారులు మాత్రం తమకేమీ తెలియదు అన్న ట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన చెందు తున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు, జిల్లా విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సారించి మంజూరైన నూతన ట్రాన్ఫర్ త్వరగా బిగించి పైర్లను కాపాడాలని బెల్లంకొండవారిపాలెం గ్రామ ప్రజలు రైతులు అధికారులను కోరుతున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవ చూపి రైతులు ఆదుకోవాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.



# దారిదోపిడీకి పాల్పడుతున్న యువకులు అరెస్ట్

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం రైలు పేటకు చెందిన నలుగురు యువకులు వ్యసనాలకు బానిసై దొంగతనాలు, దారి దోపిడీలు చేస్తున్న వారిని ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి రామాంజనేయులు ఆధ్వర్యంలో రూరల్ సీఐ శ్రీనివాసరావు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుండి దారిదోపిడీలకు ఉపయోగిస్తున్న రెండు వాహనాలను, చోరీ చేసిన రెండు సెల్ ఫోన్ నేరాలకు ఉపయోగిస్తున్న ఒక డాకు, ఒక కత్తిర స్వాధీన పరుచుకున్నాను. ఈ సందర్భంగా డి.ఎస్.పి గోగినేని రామాంజనేయులు పత్రికా సమావేశం రూరల్ స్టేషన్ నందు నిర్వహించి ముద్దాయిలు చేసిన నేరాల వివరాలు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలానికి చెందిన రావూరి వాసు వృత్తిరీత్యా ట్రాక్టర్, లారీ డ్రైవర్ గా జీవనం సాగిస్తూ బాపట్ల పట్టణంలోని ప్రముఖ రైస్ మిల్లు వద్ద వరి పొట్టు ఉక నింపుకొని ముగ్గురు సహాయకులతో దుగ్గిరాల కాఫీ కర్మాగారానికి తరలిస్తున్న క్రమంలో గుంటూరు బాపట్ల రోడ్డులో గల కొండుబొట్లవారి పాలెం క్రాస్ రోడ్డు వద్ద అర్ధరాత్రి బార్కెట్స్ అడ్డంపెట్టి లారీని ఆపి నలుగురు యువకులు డ్రైవర్ ని ఇద్దరూ సహాయకులని ఇద్దరూ వారితో పాటు తెచ్చుకున్న కత్తితో డ్రైవర్ వాసు పై దాడి చేసి గాయపరిచి 1500 డబ్బులు రెండు సెల్ ఫోన్లు అపహరించారని తెలిపారు. వాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చెప్పటి 24 గంటల లోపు నేరానికి పాల్పడిన యువకులు షేక్ మదార్, చేగుడి ఆనందబాబు, మహమ్మద్ ఇక్బాల్, షేక్ బాషిద్ ను



అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.వీరిపై చీరాల, బాపట్ల, తెనాలి జి ఆర్ పి పోలీస్ స్టేషన్లలో, బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్, వేటపాలెం పోలీస్ స్టేషన్, చీరాల 1వ పట్టణ పోలీస్ స్టేషన్, పొన్నూరు టౌన్ పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదైనట్లు ముద్దాయి 3, 4 లు పై ఇద్దరు ముద్దాయిలతో కలసి ఏర్పడి ఈ నేరము చేశారన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆద్వర్యంలో, బాపట్ల డిఎస్పీ పర్యవేక్షణలో ముద్దాయి లను జనవరి 7 వ తేదిన సాయంత్రం మధ్యవర్తుల సమక్షంలో నిందితులను బాపట్ల పట్టణం లో మొబైల్ షాప్ వద్ద కు దొంగిలించిన సెల్ ఫోన్లు ని అమ్మడానికి వచ్చిన ముద్దాయి లను బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కే . శ్రీనివాసరావు, ఎస్సై ఎం . శ్రీనివాసులు వారి సిబ్బంది సహాయం తో అరెస్టు చేశారు.కేసు ఛేదనలో విశిష్ట కృషి చేసిన బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు జి , బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కే . శ్రీనివాసరావు, ఎస్సై ఎం . శ్రీనివాసులు, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించినారు.

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల ద్వారానే భూ సమస్యల పరిష్కారం కలుగుతుందని మండల టిడిపి అధ్యక్షులుకామని విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదల వాడ చంద్రశేఖర్, గ్రామ మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు పేర్కొన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం మండల తహసిల్దార్ గుండ్ల తోటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన రెవిన్యూ సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని భూ యజమా నులు తమకు సంబంధించిన భూమి సమస్యలను అర్జీల ద్వారా అధికారులకు అందజేస్తే అధికారులు రెవెన్యూ రికా ర్డును పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తారని తెలి పారు. ముఖ్యంగా పట్టాదారు పాస్ పుస్తకాలు, భూముల ఆన్లైన్ ఎక్కించటం, సరిహద్దుల వివాదం తదితర ఎన్నో సమ స్యలకు అధికారులు రెవిన్యూ సదస్సుల ద్వారానే పరిష్క రించడం అభినందనీయమని తెలిపారు. గ్రామంలోని భూ యజమానులు ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకా శాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని మండల టిడిపి అధ్యక్షులు కే.విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, గ్రామ మాజీ సర్పంచ్ బెల్లం జయం తి బాబు గ్రామ ప్రజలకు తెలిపారు. మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు మాట్లాడుతూ రెవెన్యూ



సదస్సుల ద్వారా మండలంలో ఎన్నో సమస్యలు పరిష్కరిం చామని, మరికొన్నింటిని పరిశీలించి భూ యజమానుకు న్యాయం చేయుటకు తమ సిబ్బంది తగిన కృషి చేస్తున్నారని తెలిపారు. మండలంలో జరిగిన రెవిన్యూ సదస్సులు విజయవంతం కావడం ఆనందంగా ఉందని తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు తెలిపారు. ఈ సదస్సులో డిప్యూ టీ తహసిల్దార్ శ్రీనాథ్, ఎంఆర్ఐ హనుమంతరావు, వీఆర్వో లు బొల్ల కళ్యాణి, వంకాయలపాటి, కసుకుర్తి శోభ, పలువు రు రెవిన్యూ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సదస్సులో గ్రామ ప్రజల నుండి ఆరు దరఖాస్తులు స్వీకరించినట్లు తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు.

## హెల్త్ పెన్షన్లు వైద్య బృందం తనిఖీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సంతనూతల పాడు మండలంలో హెల్త్ పెన్షన్లను వైద్యులు బృందం మంగళవారం నాడు ఇంటింటా తనిఖీ చేశారు. నెలకు పదిహేను వేల రూపాయలు పెన్షన్ తీసుకుంటున్నా పక్షవాతం, మానసిక వికలాంగులకు సంబం ధించి పూర్తిగా మంచం మీద ఉంటున్న సదరన్ సర్టిఫికెట్ లబ్ధిదారులను విచారించారు. సంతనూతలపాడు మండలం లో హెల్త్ పెన్షన్లను 53 మంది తీసుకుంటున్నారు. ఇందుకు సంబంధించి సంతనూతల పాడు ఎంపీడీవో డి సురేష్ బాబు పర్య వేక్షణలో సంతనూతలపాడు మెడికల్ ఆఫీసర్ పమిడి హరిని ఆధ్వర్యంలో డాక్టర్ సంజయ్, డాక్టర్ గిరిల బృందం మండలంలో ఇంటింటా పర్యటించి ఈ హెల్త్ పెన్షన్లను తనిఖీ చేశారు. సంతనూ తలపాడు ఒకటి, రెండు సచివాలయ పరిధిల లో మంగమూరు, గురువారెడ్డి పాలెం, మైనంపాడు, గుడిపాడు, ఏండ్లూర్ మైనంపాడు గ్రామాల పరిధిలో మంగళవారం మొదటి రోజున 25 హెల్త్ పెన్షన్లను డాక్టర్ల బృందం క్షుణ్ణంగా వారిని విచారించారు. దీనికి సంబ ంధించి సదరన్ సర్టిఫికెట్స్ ను కూడా వారు పరిశీ లించారు. దీనిలో బోగస్‌గా హెల్త్ పెన్షన్లు తీసుకుంటున్న వారిని తొలగిం చేందుకు సంబంధిత అధికారులు చర్య లు చేప డుతున్నారు. మొదటి రోజున 50 శాతం హెల్త్ పెన్షన్లు బోగస్ గా ఉన్నట్టు వైద్యు ల బృందం విచారణలో తెలుస్తున్నది.

## ప్రతి రైతు ఈ- పంట నమోదు చేసుకోవాలి



చీమకుర్తి, మేజరన్యూస్: పంటవేసిన ప్రతి రైతు ఈ- పంట నమోదు చేసుకో వాలని చీమకుర్తి మండల వ్యవసాయ అధికారి డివి భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి మండలంలోని చంద్ర పాడు మరియు పల్లామల్లి గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి వ్యవసాయ మరియు అను బంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం జరిపినట్లు చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి. వి. భాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రతి మంగళ , బుధవా రాల లో రోజుకు రెండు గ్రామాలు చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్ర మాలు జరుగుతాయని వివరించారు. మొక్కజొన్న లో కత్తెర పురుగు వున్న ట్లు గమనించి ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి సుడులు లేక మొవ్వ లోపలి ఆకులు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి అని చూచించారు.ఈ కార్యక్ర మంలో మం డల వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు , మరియు రైతులు పాల్గొన్నారు.